నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మండలంలో ఈ నెల 23న సోమవారం న్యూఫీడర్ ఆర్‌డిఎస్‌ఎస్ వర్క్ కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆదివారం ఎలక్ట్రికల్ ఇఇ కె.రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పనులు కారణంగా ఉప్పలగుప్తం, పేరాయిచెరువు, జగ్గరాజుపేట, గొల్లవిల్లి, వాడపర్రు, కూనవరం, కిత్తన చెరువు, చీకట్లపాలెం, సన్నవిల్లి, సూదా పాలెం, భట్టుపాలెం, నంగవరం, భీమనపల్లి, సింగరాయపాలెం, విల్లసవిల్లి, మునిపల్లి, పెదగాడవిల్లి, చినగాడవిల్లి, వానపల్లిపాలెం, ఎన్. కొత్తపల్లి, రాఘవుల పేట గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారని ఆయన తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్మార్ట్ మీటర్లను ప్రతిఘటించండి

ప్రజలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దాపురంలోని యాసలపు సూర్యారావు స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, మండల కన్వీనర్ డి. క్రాంతి కుమార్, నాయకులు కేదారి నాగులతో కలిసి ఆయన మాట్లాడారు.

నేడు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు. ప్రభుత్వం చెప్తుండగా, ప్రజల అడక్కుండానే స్మార్ట్ మీటర్లను బిగించేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం నాయకులు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే ధ్వంసం చేయాలని నేటి మంత్రి నారా లోకేష్ ఆనాడు ప్రజలకు పిలుపునిచ్చారని గుర్తు చేశారు. సెకీ ఒప్పందంపై నాడు కోర్టులో కేసులు వేశారన్నారు. ఆదానీ కంపెనీకి వైసిపి సర్కారు అక్రమంగా భూములను కేటాయించిందని నాడు టిడిపి నేతలు ధ్వజమెత్తారన్నారు. వారే నేడు అదే కంపెనీతో ఒప్పందం చేసుకుని భూములను అప్పగిస్తున్నారన్నారు. నోటీసులు ఇవ్వకుండా, రైతుల అనుమతులు లేకుండా అక్రమంగా భూములను సేకరించి ఆ కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను పెట్టే దగ్గరికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో అక్రమ దందాలతో ప్రజలపై భారాలు పడతాయన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదని ప్రజలకు సూచించారు. యజమాని అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లను బిగించడానికి వీలు లేదన్నారు.స్మార్ట్ మీటర్ల విధానమే తప్పుడు విధానం అన్నారు. వెంటనే వీటిని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన సమస్యలను పక్కనపెట్టి యోగా పేరుతో కాలయాపన చేస్తుండడం సిగ్గుచేటు అన్నారు. గిన్నిస్ రికార్డుల కోసం తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. దీనివలన వందల కోట్ల ప్రజల సొమ్ము వృథా అయ్యిందన్నారు. దాని బదులు పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించి క్రీడా స్థలాలను అభివృద్ధి చేస్తే బాగుండేదన్నారు. క్రీడా సామగ్రిని కూడా ప్రభుత్వం సక్రమంగా అందించట్లేదన్నారు. ఒత్తిడి తగ్గుద్ది అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పెద్ద బూటకం అన్నారు. ప్రజలపై ఒత్తిళ్లు అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక కనీస వేతనాలు లేక నేడు ఒత్తిళ్లకు గురవుతున్నారన్నారు.ఉదాహరణకు పెద్దాపురం మున్సిపల్ కార్మికులు గత 45 రోజులుగా ఇంజనీరింగ్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కార్మికులు కనీస వేతనాల కోసం ఆందోళన

శ్రీనివాసరావుకు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

చేస్తున్నారన్నారు. వీరికి కనీసం రూ 30 వేలు వేతనం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అరకొర వేతనాలను ఇస్తూ సంక్షేమ పథకాలు, రేషన్ కార్డుల్లో కోత విధిస్తున్నారన్నారు. ఇలా అయితే వారు ఏ రకంగా కుటుంబాలను పోషించుకుంటారు అని ప్రశ్నించారు. ఇటువంటి వారందరికీ జీతభత్యాలు ఇచ్చి కనీస ప్రమాణాలు కల్పిస్తే ఒత్తిడి అనేది ఉండదు అన్నారు. ఒత్తిడి అనేది ఒక సామాజిక సమస్యగా ఉందన్నారు. ప్రభుత్వ విధానాల వల్లనే ఇటువంటి సమస్యలు వస్తున్నాయన్నారు.

విశాఖపట్నంలో 5 వేల మంది స్టీల్ ప్లాంట్ కార్మికులను తొలగించారని, ఉక్కు పరిశ్రమ ఉంటుందో మూసేస్తారా అనే అయోమయంలో కార్మికులు ఉన్నారన్నారు. కానీ ప్రధాని మోదీ అక్కడకు వచ్చి కనీసం పరిశ్రమను కాపాడుతామని హామీ కూడా ఇవ్వలేదు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు లేవన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి మూడు, నాలుగు సార్లు ప్రధాని వచ్చి మభ్యపెట్టి పోవడం తప్ప నిర్దిష్టంగా రాష్ట్రానికి రావలసిన ఒక్క హామీను కూడా ఇవ్వలేదన్నారు. ఈ రకంగా మభ్య పెట్టె మాటల వల్ల, పసలేని ఉపన్యాసాల వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా మోడీని అడిగిన పాపాన పోవడం లేదన్నారు. మోడీని మెప్పించడం కోసం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏనాడు మాట్లాడలేదన్నారు.

గత ప్రభుత్వం అనుసరించిన నూతన విద్యా విధానాన్ని ఈ ప్రభుత్వం కూడా అనుసరించడం సరికాదన్నారు. 117 జీవోను తీసుకొస్తే నాడు వ్యతిరేకించిన ఈ పెద్దలు ఇప్పుడు అదే జీవోని అమలు చేస్తున్నారన్నారు. వ్యతిరేకించినా పట్టించుకోవడం లేదన్నారు.మొత్తం విద్యా వ్యవస్థ అంతా గజిబిజి చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ స్కూళ్లలో ఎన్రోల్మెంట్ తగ్గిందని అన్నారు. ఒక ఎన్టీఆర్ జిల్లాలోనే దాదాపు 150 స్కూల్ మూతపడగా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల స్కూళ్లు మూతపడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఊళ్లోనూ తల్లిదండ్రులు నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. దగ్గర్లో ఉన్న స్కూళ్లను వదిలేసి సుదూర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలకు వెళ్ళమంటే ఎలా వెళతారు అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేటు విద్యాసంస్థలకు అనుగుణంగా రాష్ట్రంలో విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చారని విమర్శించారు. సామాన్య ప్రజలకు ప్రభుత్వ విద్యను అందుబాటులో లేకుండా ఈ విధానాలు చేస్తున్నాయన్నారు.స్కూళ్లు మూసివేయడం సరికాదని అలాగే మూసివేతపై ప్రజలే స్వచ్ఛందంగా ఆందోళనకు దిగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఉద్యమానికి సిపిఎం సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తుందని అన్నారు.ఎన్నికల వాగ్దానం మేరకు విద్యారంగాన్ని క్రమబద్ధీకరించాలని అంతేతప్ప విద్యారంగాన్ని సర్వనాశనం చేసే విధానాల అమలు చేయకూడదని సూచించారు. కూటమి ప్రభుత్వం తొలి అడుగని ప్రచారం చేస్తుందని,మరోవైపు 4.1 ప్రభుత్వమని గొప్పలు చెబుతుందని విమర్శించారు. అయితే ప్రభుత్వానికి ఇది తొలి అడుగు కాదని అన్నారు ఐదో సారి ఏలుతున్న చంద్రబాబు నాయుడు తప్పుడు అడుగులు వేయడం సరికాదని అన్నారు.

సమ్మె పరిష్కరించేలా కృషి చేయాలి

పెద్దాపురం : సమస్యల పరిష్కారం కోసం 47 రోజులుగా సమ్మె చేస్తున్నామని, అయినా ప్రభుత్వం స్పందించటం లేదని, తమ సమస్యలు పరిష్కరించేందుకు సహకరించాలని ఇంజినీరింగ్ కార్మికులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం యాసలపు సూర్యారావు వర్ధంతి సభలో పాల్గొనేందుకు వచ్చిన శ్రీనివాసరావుకు వారు వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ సుమారు 20 ఏళ్లుగా మున్సిపాలిటీలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నామన్నారు. నెలకు రూ.15 వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారన్నారు. పిఎఫ్, ఇఎస్ఐలకు రూ.2 వేలు పోగా రూ.13 వేలు మాత్రమే చేతికి అందుతుందన్నారు. ఈ వేతనంతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, టెక్నికల్ ఉద్యోగులకు రూ.29,200, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు రూ.24,500 వేతనాలుగా ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 15 ఏళ్ల సర్వీసు పైబడిన వారిని క్రమబద్ధీకరించాలనే డిమాండ్లతో సమ్మె ప్రారంభించామన్నారు. తమకు మద్దతుగా నిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాసిన భద్రరావు, వి.భాస్కరరావు, ఎం.భద్రరావు, వెంకటరమణ, శ్రీనివాస్, అయ్యప్ప, ఎస్.సత్తిరాజు, సతీష్, రవికుమార్, జి.నాగేశ్వరరావు, అయ్యప్పస్వామి, పూల ప్రశాంత్ పాల్గొన్నారు.

శ్రామికుల సర్వేలో పాల్గొన్న దడాల సుబ్బారావు

జీవనప్రమాణాలు తెలుసుకునేందుకు శ్రామికుల సర్వే

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గ్రామీణ ప్రాంతాల్లోని పేదల జీవన ప్రమాణాలను తెలుసుకునేందుకు గ్రామీణ శ్రామికుల సర్వే ఎంతో దోహదం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు రెండు రోజుల గ్రామీణ శ్రామికుల సర్వే లో భాగంగా ఆదివారం మండలంలోని అనాతవరం పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి గ్రామీణ శ్రామికుల సర్వే నిర్వహించారు. ఈ సర్వే కు పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర నాయకుడు సుబ్బారావు ఇంటింటికీ వెళ్లి కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఉపాధి హామీ పనులలో పని కల్పన, చేసిన పనులకు వేతనాలు సకాలంలో చెల్లింపులు జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎంత మంది ఏ ఏ రంగాలలో పని చేస్తున్నారు, వారి కుటుంబ జీవన విధానం వంటి విషయ సేకరణతో పాటు, కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏ విధంగా అమలు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వే లో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు మంగా దేవి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య, మోహన రావు, సిఐటియు మండల నాయకులు నిమ్మకాయల వెంకటేష్, యుటిఎఫ్ నాయకులు శివ కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రెవెన్యూ శాఖ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను స్థానిక తహశీల్దార్ విఎస్.దివాకర్‌కు రెవెన్యూ దినోత్సవం సందర్భంగాకలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దివాకర్ ను విఆర్ఒలు, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. తహశీల్దార్ దివాకర్‌కు దుశ్శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.అ లాగే రెవెన్యూ దినోత్సవం సందర్భంగా కలెక్టర్‌చే ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న విఆర్ఒ జె.మమత, విఆర్ఎ పి.ఫణికుమార్‌లను కూడా వారు దుశ్శాలువాలు కప్పి సత్కరించి

తహశీల్దార్ దివాకర్‌ను సత్కరిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు.

అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, విఆర్ఒ ల సంఘం మండల అధ్యక్షుడు నూర్ అహ్మద్ అలీషా, విఆర్ఒలు నాగులపల్లి పల్లంరాజు, అవిడి రాము, కోటిపల్లి వెంకటరమణ, ఎన్.పుల్లయ్య, పెట్టా బాలాజీ రావు, వి.ప్రసాద్, శ్రీమన్నారాయణ, మహాదశ బాబి, పి.నాగరాజు, సూర్యకుమారి, జి.వీర వేణి, డి.శైలజ, విఆర్ఎలు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

మూడు కుటుంబాలకు రూ.50 వేల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆర్థిక పరమైన కష్టాలతో ఇబ్బందులు పడుతున్న మూడు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందజేశారు. రామచంద్రపురంలోని రాజబాబు నగర్ కు చెందిన అయినవిల్లి స్వర్ణ ఇటీవల తన భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. స్వర్ణ ఆర్థిక స్థితిని తెలుసుకున్న మంత్రి సుభాష్ తక్షణమే రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. వ్యక్తిగతంగా ప్రతినెల రూ.5 వేలు ఆర్థిక సహాయం అందిస్తానని, టిడ్ కో గృహ సముదాయంలో ఒక ఫ్లాట్ ఇస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా స్థానిక 16 వార్డు చప్పిడివారి సావరంకు చెందిన ఎర్రగంటి శ్రీదేవి కుమారున్ని వీధి కుక్కలు కరిచి తీవ్రంగా గాయపరిచాయి. ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు చెక్కు అందించారు. ఐదో వార్డు రాజబాబు నగర్ కు చెందిన ఇందుర్తి సురేష్ కుటుంబానికి రూ.20 వేలు మొత్తం రూ. 50 వేలు ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న మంత్రి సుభాష్

అందించారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని మంత్రిని ప్రశంసించారు.

270 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని అంగర శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి 270 మందికి వైద్య పరీక్షలు చేశారు. చిలుకూరి మాచరయ్య, సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు కైలాసపతి పద్మావతి దంపతుల నిర్వహణలో వీరి మనవలు కేపిటెల్ ఆసుపత్రి కాకినాడ వైద్యులచే వివిధ వ్యాధులకు సంబంధించి వైద్య సేవలు అందజేశారు. ఈ శిబిరంలో డాక్టర్ సలాది సందీప్, డాక్టర్ సలాది జ్యోతిర్మయి, డాక్టర్ సలాది నితిన్, డాక్టర్ సలాది సరూప్య బిపి, షుగర్, థైరాయిడ్, గుండె, కేన్సర్, మహిళలు, పిల్లల వ్యాధులు, తదితర వాటికి సంబంధించి 270 మందికి వైద్య సేవలు అందించారు. అనంతరం 2.50 లక్షల విలువైన మందులను ఉచితంగా అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక గ్రామస్తులతో పాటు పరిసర గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

అంగరలో నిర్వహించిన వైద్యశిబిరంలో సేవలు అందిస్తున్నడాక్టర్లు

హెచ్‌ఎం అరుణజ్యోతి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మామిడికుదురు

హెచ్‌ఎం కుడుపూడి అరుణజ్యోతి సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. అప్పనపల్లి బాడవ ఉచ్చులవారిపేటలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 8 సంవత్సరాల పాటు హెచ్‌ఎంగా అరుణజ్యోతి విధులు నిర్వహించారు. విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు అందించి ఆమె బదిలీపైన వేరే పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కుడుపూడి అరుణ జ్యోతిని అంబేద్కర్ యువజన సంఘం ఉచ్చులవారిపేట గ్రామ ప్రజలు ఆదివారం శాలువా కప్పి జ్ఞాపిక అంద చేసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొని యాడారు. వారికి హృదయపూర్వక వీడ్కోలు పలికారు. సంఘ ప్రెసిడెంట్ గెడ్డం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ వైస్ ప్రెసిడెంట్ యాన్నాబత్తుల రాజేష్, సెక్రటరీ కారుపల్లి సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ చిట్టాబత్తుల నాగరాజు, గ్రామంలో ఉన్న ఉపాధ్యాయులు విప్పర్తి మోహనరావు, కారుపల్లి కళ్యాణ్ బాబు, అంగన్‌వాడీ టీచర్ గెడ్డం పళ్ళాలమ్మా, పెద్దలు బత్తుల జనార్దన్, నీతిపూడి మహేష్, ఇసుకపట్ల రాము, పైడి గణేష్ పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న హెచ్‌ఎం అరుణజ్యోతిని సత్కరిస్తున్న అప్పనపల్లి బాడవ ఉచ్చుల వారిపేట వాసులు

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

ప్రజాశక్తి - రావులపాలెం

నియోజకవర్గంలో నూతనంగా వివిధ పదవుల్లో ఎంపికైన పార్టీ సారథులు టిడిపి అభివృద్ధికి కృషి చేయాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు.ఆదివారం స్థానిక ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గంలోని ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం మండలాలలో నూతన కమిటీల ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం మండలాల అధ్యక్షులుగా కూసంపూడి రామకృష్ణంరాజు, గనిశెట్టి వీరేష్, ఈదల సత్తిబాబు, కొప్పిశెట్టి ప్రసాద్ ఎంపికయ్యారు. అలాగే బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు, క్లస్టర్, గ్రామ కమిటీలు, మండల పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాలు ఎంపిక ప్రక్రియ పార్టీ పరిశీలకులు నిర్వహించారు. ఎంఎల్ఎ నూతనంగా ఎంపికైన వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన పార్టీ సారథులు పార్టీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు ముదునూరు వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కంఠం శెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్‌రావు, కముజు గంగాధర్ రావు, గుత్తుల పట్టాభి రామారావు, జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

కార్టూ'నిజం'



మోడీ పాలనలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వానికి

ఎమర్జెన్సీని మించిన ప్రమాదం

ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనదరిపై ఉందని మండల టిడిపి అధ్యక్షులు కుసం పూడి రామకృష్ణం రాజు అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని తాడిపూడి ఎస్‌బి పాలెం మెయిన్ పాఠశాలకు రూ.5 వేలు విలువ చేసే విద్యార్థులకు ఉపయోగపడే స్టేషనరీ, నోట్ పుస్తకాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని, తల్లికి వందనం అమలు చేసిందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలకు తమ బాలలను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌వివిఎన్ఎస్.ప్రసాద్, సహ ఉపాధ్యాయులు వి.రామకృష్ణారెడ్డి, గ్రామస్తులు పేరిచర్ల భీమరాజు, గ్రామ పెద్దలు, ఎస్‌ఎంసి చైర్మన్ కేతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేస్తున్న రామకృష్ణంరాజు

ద్రాక్షారామంలో ఆక్రమణల తొలగింపునకు వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలో అతి ముఖ్య గ్రామమైన ద్రాక్షారామం గ్రామ అభివద్ధి కి ఆటంకంగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని కోరుతూ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశామని ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ తెలిపారు. ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ద్రాక్షారామంలోని గంటాంబికా దేవి ఆలయం నుంచి యానాం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వరకు గల పంట కాలువను, మురుగునీరు పోవు డ్రెయినేజీ మీద పెద్ద ఎత్తున ఆక్రమణదారులు అక్రమ నిర్మాణాలు చేయడంతో పాటు షాపులకు సంబంధించిన టాయిలెట్స్ ఇతర వ్యర్థాలను వేస్ట్ వాటర్ ను పంట కాలువలోకి వదిలేయటం, ఆక్రమించిన ఆ స్థలాన్ని సొంత ఆస్తులుగా భావించి వాటిని అద్దెకు ఇవ్వటం, షాపులు అమ్ముకోవటం, తోపుడు బండ్ల వారికి రోజువారి అద్దెకు ఇవ్వటం వంటి చర్యల వలన సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. వెంకటాయపాలెం ఛానల్-2 ద్వారా పంటలకు సాగునీరు అందక సుమారు రెండు వందల ఎకరాలు పైగా సాగు చేస్తున్న రైతులు సాగునీరు అందక, వచ్చే నీరు వ్యర్థాలతో నిండి ఉండటం వలన ద్రాక్షారామం, తోటపేట రైతులు కలెక్టర్‌కు పలుపర్యాయాలు విజ్ఞప్తి చేశారన్నారు. అక్రమ నిర్మాణాల వలన ట్రాఫిక్ సమస్యలో ఉత్పన్నం అవుతుందనిమురికి నీటిని, పంట కాలువలోని వ్యర్థాలను తొలగించుటకు పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి సమస్యగా ఉందన్నారు. వెంటనే ఆక్రమణలు తొలగించేందుకు అనుమతులు ఇవ్వాలని ఆ వినతిపత్రంలో సర్పంచ్ పేర్కొన్నారు. సప్త గోదావరి జలాలు కలుషితం అవుతున్నాయని వివరించారు. ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌కు, లోక్సభ సభ్యులు గంటి హరీష్ మాదుర్, ఎంఎల్సి తోట త్రిమూర్తులు కు తెలియజేశామని సర్పంచ్ పేర్కొన్నారు.

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ అరుణ

కూటమి ప్రభుత్వంలో బిసిలకు పాధాన్యత

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిలకు పెద్ద పేట వేసి వారికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రాజ్యాధికారం దక్కేలా కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం మండపేట సూర్య కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సుభాష్ తో పాటు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, ఇరిగేషన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ వేగుళ్ల లీలా కష్ణ, తదితరులు, పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కట్టించి పనిచేసే నాయకులకు మంచి గుర్తింపునిస్తూ బిసిలకు రాజ్యాధికారం దక్కేల కృషి చేస్తోందన్నారు. గత వైసిపి పాలనలో రిజర్వేషన్ల కోత పెట్టి బిసిలకు రాజ్యాధికారం తగ్గకుండా అడ్డు తగిలారన్నారు. బిసిల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో రూ.42,456 కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి పాటుపడు తుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణను ప్రమాణ స్వీకారం చేయించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గూడల జయబాబు, మాజీ ఎంఎల్సి వివివి.చౌదరి, నల్లమిల్లి వీర్రెడ్డి, పిల్లి సత్తిబాబు, చుండ్రు శ్రీవర ప్రకాష్, మట్టా నాగబాబు, కూటమి నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ రామకష్ణకు, వైస్ చైర్మన్ బాపిరాజు కు, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతానికి గుడిసె దగ్ధం

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని నవకంద్రవాడ గ్రామంలో సిద్ధాంతపు భగవాన్ దాస్‌కు చెందిన పూరి గుడిసె విద్యుదాఘాతానికి దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకునేటప్పటికే గుడిసె పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో నూతన గృహాన్ని నిర్మించుకుందామని నగదు తీసుకొచ్చి దాచుకున్న సొమ్ముతోపాటు, ఇంట్లోని అన్ని వస్తువులు పూర్తిగా దగ్ధం అయ్యాయని బాధిత కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని వజ్రకూటం గ్రామ శివారు ఫామ్ ఆయిల్ తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.9700 నగదు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక గోకవరం రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గోకవరం వైపు వెళ్తున్న లారీ లయన్స్ కంటి ఆసుపత్రి సమీపంలో పక్కకు తిప్పే క్రమంలో వెనుకనే ద్విచక్రవాహనంపై వస్తున్న ముగ్గురు అదుపు తప్పి పడిపోయారు. బైక్ డ్రైవ్ చేస్తున్న వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అతనిని ఆసుపత్రికి తరలించారు.

బైక్ ప్రమాదంలో వివాహిత మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల 216వ నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన బైక్ ప్రమాదంలో మహిళ మృతి చెందినట్లు హైవే పోలీస్ లు వెల్లడించారు. దీనిపై ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలంలోని గోపాలపురం నుండి రాజమహేంద్రవరం వైపు మేకా స్వామి తన ద్విచక్ర వాహనంపై కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో చొప్పెల్ల సమీపంలో ఒక కుక్క అడ్డుగా వచ్చి ద్విచక్ర వాహనంలో పడింది. దీంతో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో మేక స్వామి భార్య మంగతాయారు (38) తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మతి చెందినట్లు వెల్లడించారు. ఈ ప్రమాదంలో స్వామి, జాషువా, రెండేళ్ల మార్గాని యశ్వంత్ క్షేమంగా ఉన్నారని ఎస్ఐ అశోక్ తెలిపారు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి హైవే పెట్రోలింగ్ సిబ్బంది చేరుకుని ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాయపాలెం గ్రామంలో తన భర్త ఐదు రోజులుగా కనిపించడం లేదని అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించి ఆదివారం ద్రాక్షారామం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కమిడి జ్యోతి భర్త ఈ నెల 17వ తేదీ నుంచి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని పోలీసులు ఫిర్యాదు చేసింది. బంధువుల ఇళ్ల వద్ద , తెలిసినవారిని ఆచూకీ అడిగిన ఫలితం లేదని దీంతో పోలీసులకు తన భర్తను వెతికి అప్పగించాలని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై ద్రాక్షారామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి నాయకుడికి రెడ్డి సుబ్రహ్మణ్యం పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం మసకపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మేడిశెట్టి ఇజ్రాయేల్ తండ్రి వెంకట్రావు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం ఆదివారం ఇజ్రాయేల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ పలువురు ప్రముఖులు ఇజ్రాయేల్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకట్రావు మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి రాష్ట్ర పాలిక్ బ్యూరో సభ్యుడు సుబ్రహ్మణ్యం తదితరు లు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని టేకి గ్రామ శివారు ఆర్అండ్‌బి రహదారిని ఆనుకుని ఉన్న భారీ చెట్టు ప్రమాద భరితంగా ఉంది. గతంలో రహదారులు విస్తరణ పనులు చేపట్టిన నేపథ్యంలో భారీ వృక్షం వరకు రహదారి విస్తరణ పెరిగింది. దీంతో ఆదమరిచి ద్విచక్ర వాహనాలు నడిపితే ఆ చెట్టును ఢీకొనే ప్రమాద పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రి సమయాల్లో ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రయాణికులు వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆ చెట్టు ప్రాంతంలో కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని ఎంపిడిఒ డి.శ్రీలలిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

ఖరీఫ్‌కు వ్యవసాయ శాఖ సిద్ధం

ప్రజాశక్తితో కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ పంట సాగుకు వ్యవసాయ శాఖ ఇప్పటికే సిద్ధమైందని వ్యవసాయ శాఖ జీడి ఎన్.విజయ్‌కుమార్ అన్నారు. కాలువల్లో పూడిక తీత పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని ప్రణాళిక బద్ధంగా ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధపడాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తమ శాఖ రైతులను సన్నద్ధం చేస్తుందన్నారు. ఈ ఖరీఫ్‌లో ప్రధానంగా రైతులు వారిని ఎక్కువగా సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో పలు అంశాలను వివరించారు.

జిల్లాలో ఎంత విస్తీర్ణంలో సాగు చేపడుతున్నారు.?

జిల్లాలో 2,25,750 ఎకరాల్లో రైతులు వరిని సాగు చేయనున్నారు. వెదజల్లు సాగు ద్వారా 90,300 ఎకరాలు(40 శాతం), బెంగాల్ కూలీల ద్వారా 67,700 ఎకరాలు (30 శాతం), నాట్లు ద్వారా 67,750 (30 శాతం) సాగు జరగనుందనే అంచనా ఉంది.

ఏయే కాలువల ద్వారా ఎంత విస్తీర్ణంలో సాగు జరగనుంది.?

గోదావరి కాలువ ద్వారా సుమారు 1.20 లక్షల ఎకరాలు, ఏలేరు ద్వారా సుమారు 50 వేల ఎకరాలు, పంపా ద్వారా 7,800 ఎకరాలు, తాండవ ద్వారా 10 వేల ఎకరాలు, పుష్కర కాలువ ద్వారా 5,400 ఎకరాలు, సుబ్బారెడ్డి సాగర్ ద్వారా 4,900 ఎకరాలు,బోర్లు, ట్యాంకుల ద్వారా 30 వేల ఎకరాలు సాగు జరగనుంది.

విత్తనాలు అందుబాటులో ఉన్నాయా.?

సాగుకు సరిపడా అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఏజెన్సీల్లో వద్ద 18,375 క్వింటాళ్లు, రైతులు వద్ద 20,200 క్వింటాళ్లు, ఎపి సీడ్స్ ద్వారా 2,460 క్వింటాళ్లు, ప్రైవేటు డీలర్ల వద్ద 4,904, మొత్తంగా 45,939 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయి.

ఏయే రకాలు సాగు చేయనున్నారు.?

-సుమారు 1.44 లక్షల ఎకరాల్లో ఎంటియు 7029, 1318 రకం, 83 వేల ఎకరాల్లో సాధారణ రకాలను సాగుకు సిద్ధమయ్యారు.

పంటల మార్పిడి విధానం ఎలా అమలవుతుంది?

కొన్నేళ్లుగా పంట దిగుబడులు క్రమేపీ తగ్గుతున్నాయి. ఫలితంగా రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. దీనిని అధిగమించేందుకు పంటల మార్పిడి విధానం మేలని రైతులకు సూచనలు ఇస్తున్నాం. దీనివలన భూసారం పెరిగి మంచి దిగుబడులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఖర్చులు కూడా తగ్గుతాయి.రెండు మూడేళ్లకోసారైనా పంట మార్పిడి చేస్తే చీడపీడలను అదుపులో ఉంచవచ్చు. ఒక పంటను ఆశించే చీడ పీడలు రెండో పంటను ఆశించవు. పంట మార్పిడి విధానంలో రెండు మూడు పంటలు పండించడం వల్ల ఏదైన ఒక పంటకు గిట్టుబాటు ధర దక్కకపోయినా ఇతర పంటల వల్ల తగిన లాభం పొందే అవకాశం ఉంటుంది. అంతే కాదు దిగుబడి కూడా పెంచుకోవచ్చు. రైతులం దరూ ఒకే రకమైన పంట సాగు చేయడం వల్ల చీడపీడల ఉదతి అధికంగా ఉంటోంది.

పంటలను ఎలా మార్పు చేయాలి.?

భూమిలో తక్కువ లోతుకు వేర్లు చొచ్చుకుపోయే పైర్లను, వేర్లు ఎక్కువ లోతుకు చొచ్చుకుపోయే పైర్లతో మార్చిడి చేయడం వల్ల భూమిలోని వివిధ పొరల్లో ఉన్న తేమ, పోషకాలను మొక్కలు సమర్ధంగా వినియోగించుకుంటాయి. పత్తి సాగు చేసిన పాలంలో మిరప పంట వేస్తే లాభసాటిగా ఉంటుంది. మిరప పంట వేసిన పొలంలో పత్తి సాగు చేస్తే పెట్టుబడులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మిరప సాగుకు ముందు భూమిలో జనుము, పిల్లిపెసర వంటివి సాగు చేసి, ట్రాక్టర్ ద్వారా తొక్కిస్తే భూసారం పెరిగి, చీడపీడలు దరి చేరవు. నులి పురుగులున్న ప్రాంతాల్లో టమాటా, బెండ, పెసర, మినుము పంటలు వేయరాదు. అవి వేస్తే పురుగులు మరింత వృద్ధి చెందుతాయి. నేలంతా పూర్తిగా కప్పే వేరుశనగ, బొబ్బర్లు, పెసర, మినుము వంటి పంటలనే పంట మార్పిడికి ఎంచుకోవాలి. దీనివల్ల కలుపు మొక్కలు అధికంగా రాకుండా నివారించవచ్చు.

తెగుళ్లు ఆశించకుండా ఉండాలంటే ఏం చేయాలి.?

వరి తర్వాత పప్పు ధాన్యాలు లేదా నూనె గింజల పంటలు సాగు చేస్తే వరిని తెగుళ్లు ఆశించకుండా ఉంటాయి. భూమిలో తేమ ఎక్కువ కాలం నిల్వ చేసే శక్తి ఉన్నప్పుడు ఏడాదికి రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది. తేలికపాటి నేలలు, ఎర్ర ఇసుక, తువ్వ నేలల్లో మిశ్రమ పంటలు సాగు చేసుకోవచ్చు. కంది సాగు వల్ల ఆ పైరు ఆకులు రాలి కుళ్లడంతో నేలలో సేంద్రియ పదార్థం పెరిగి, భూసారం వద్ధి చెందుతుంది. వేరుశనగ, కంది, పప్పుశనగ వంటి వాటి వేర్ల బుడ్ పెల్లో రైజోబియం బ్యాక్టీరియా గాలిలోని నత్రజని స్థిరీకరించి, నేలను సారవంతం చేస్తుంది.

ప్రజా సంఘాలను బలోపేతం చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా నాయకుడు యాసలపు సూర్యారావు స్ఫూర్తితో ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. ఆదివారం స్థానిక పాత బస్టాండ్‌లోని సూర్యారావు బస్ షెల్టర్ వద్ద, యాసలపు సూర్యారావు భవనంలో సూర్యారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరుణ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సూర్యారావును స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం ఉద్యమ చరిత్ర, పోరాట విజయాలను ఆయన వివరించారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిరపరపు శ్రీనివాస్, కేదారి నాగు, సత్యనారాయణ, వీర్రాజు, కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, రమేష్, కరణం గోవింద్, వీరబాబు, రొంగల సుబ్బలక్ష్మి, రైతు సంఘం నాయకులు ఆదిరెడ్డి సింహాచలం, సలుమూరి అప్పారావు, పెయింటింగ్ వర్కర్స్ తైనాల శ్రీను, వడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శ అరుణ్

జన విజ్ఞాన వేదిక గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు స్టాలిన్

ప్రజాశక్తి - రామచంద్రపురం

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం 40 సంవత్సరాలుగా కషిచేస్తున్న జన విజ్ఞాన వేదికలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సి.స్టాలిన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత, ఆరోగ్యం, పర్యావరణం వంటి విషయాల పట్ల ప్రజలకు అవగాహన కలిగించి వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పొందిస్తున్న ప్రజా సైన్స్ ఉద్యమ సంస్థగా జన విజ్ఞాన వేదిక నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. స్థానిక మేధా పబ్లిక్ స్కూల్లో ఏర్పాటైన జన విజ్ఞాన వేదిక సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గోడపత్రికను ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన సభలో వేదిక పట్టణ శాఖ అధ్యక్షుడు ముమ్మిడి సత్యనారాయణ , కార్యదర్శి జివి.ఈశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి రెహమాన్, సభ్యులు పెదపాటి నరసింహారావు, జి.వసంతకుమార్, యు.మాచిరాజు, మాడా సత్య నారాయణ, వారణాసి సత్యనారాయణ, బంధకవి రామారావు, ఉండవల్లి రామా రావు, శారద, శ్రీదేవి, లక్ష్మి, గొర్రెల రాము, ప్రేమానందం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

వరిలో సమగ్ర పోషక యాజమాన్యం చేపట్టాలి

ప్రజాశక్తి- రాజానగరం

వరిలో శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనా సిఫార్సులకు అనుగుణంగా, సమగ్రమైన సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, రసాయన ఎరువులు వాడితే, భూసార పరిరక్షణ జరిగి, వరిలో నాణ్యమైన దిగుబడులు పెంచుకోవచ్చని ఏరువాక కేంద్రం రాజమహేంద్రవరం కో-ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రంలో ఆదివారం వ్యవసాయ పరపతి సంఘ ఎరువుల డీలర్ల సర్టిఫికెట్ కోర్స్ శిక్షణలో భాగంగా 'వరి పంట సాగులో వ్యవసాయ మెలకువలు' అనే అంశంపై ఆయన ట్రైనీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంటల్లో ఎరువులు వాడే విధానం, ఎక్కువగా ఎరువులు వాడితే కలిగే నష్టాలు, వివిధ సేంద్రియ ఎరువులు వంటి వాటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ వరిలో వాడాల్సిన ఎరువులు, మోతాదులపై అవగాహన కల్పించారు. అనంతరయ వర్మీ కంపోస్ట్ తయారీ పై విజ్ఞాన యాత్ర చేపట్టారు.

మార్కెట్‌లో షెడ్ నిర్మించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలం వాకతిప్ప గ్రామంలో సంత మార్కెట్ నిర్మించాలని ఎంపిటిసి సభ్యులు కుంచే ప్రసన్న కుమార్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో మార్కెట్ నిర్వహణకు షెడ్డు లేకపోవడం తో ప్రధాన రహదారిపై సంత మార్కెట్ నిర్వహిస్తున్నారు. ఎండకు, వర్షాలు కురిసే సందర్భాల్లో వ్యాపారులు తమ సరుకులను భద్రపరుచుకునేందుకు పలు అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ షెడ్ ఏర్పాటు వల్ల వ్యాపారులు, కొనుగోలుదారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో మార్కెట్ షెడ్ నిర్మాణానికి కషి చేయాలని ఎంపీటీసీ సభ్యులు ప్రసన్నకుమార్ కోరారు.

జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నాయకులు

పార్టీ బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి -తాళ్లపూడి

కూటమిలో భాగస్వామి అయినప్పటికీ కొవ్వూరు నియోజకవర్గంలో టిడిపితో జనసేన పార్టీని, జనసైనికులను కలుపుకోలేని పరిస్థితులు బాధాకరమని అందువలన ప్రతి గ్రామంలోనూ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి టివి.రామారావు అన్నారు. మండలంలోని బల్లిపాడులోని కాకర్ల కళ్యాణ మండపంలో ఆదివారం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టివి.రామారావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. సమావేశంలో పలు గ్రామాలకు చెందిన జనసైనికులు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడం కోసం మంచి నాయకత్వం కావాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల నుంచి జనసైనికులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పెద్దేవం గ్రామం నుంచి వైసిపికి చెందిన కల్లూరి సుబ్రహ్మణ్యం, రావూరుపాడు సిద్ధ రామకిష్ణ, అన్నదేవరపేట చేవూరి బంగారం, తాళ్లపూడి ఐతం మణికంఠ, బల్లిపాడు ప్రసాద్, పైడిమెట్టకు చెందిన విత్తం నాని, ప్రక్కిలంక సంగం రాము ఆధ్వర్యంలో పలువురు జనసేనలో చేరారు. అయితే ఈ కార్యక్రమానికి మంత్రి దుర్గేష్‌తో పాటు ముఖ్య నాయకులు హాజరవుతారని ముందుగా ప్రచారం చేశారు. అయితే ఎవరూ హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. సభలో సైతం టివిఆర్ మంత్రి దుర్గేష్ వస్తారని పదే పదే చెబుతూ వచ్చారు. ఎట్టకేటలకు చివరి క్షణంలో మంత్రి దుర్గేష్ రావడంతో సభా ప్రాంగణంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. నాయకులు, కార్యకర్తలు మంత్రితో ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ సమావేశంలో డి.రామాంజనేయులు, కె.అబ్బులు, బి.శ్రీను, పి.బాలకృష్ణ, ఎ.కృష్ణ, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మోస్తారు వర్షం

ప్రజాశక్తి -కొవ్వూరు

జిల్లాలో గడచిన 24 గంటల్లో 4.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నల్లజర్లలో గరిష్ఠంగా 18.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గోపాలపురంలో 17, పెరవలిలో 11.8, ఉండ్రజవరంలో 10, దేవరపల్లిలో 7.8, రంగంపేటలో 4.2, చాగల్లు, నిడదవోలు మండలాల్లో 3.2 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. రాజమహేంద్రవరం రూరల్‌లో 2.6, రాజానగరంలో 2.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో వర్షం జాడలేదు. ఆదివారం సాయంత్రం కొవ్వూరులో చిరుజల్లులు పడ్డాయి.

కొవ్వూరులో కురుస్తున్న వర్షం

నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థాని కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ఈ నెల 23న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అర్జీదారుల వినతులను స్వీకరిస్తారని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం (పిజిఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు మూడు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలోను నాలుగు మునిసిపల్ ప్రధాన కార్యాలయాలలోనూ 22మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా అర్జీదారులు తమ అర్జీలను పిజిఆర్ఎస్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదైన అర్జీల పరిష్కార స్థితిగతులు సంబంధిత సమాచా రం తెలుసుకు నేందుకు 1100 కి నేరుగా ఫోన్ చేసి సంప్రదించవచ్చునని తెలిపారు. అర్జీదా రులు జిల్లా, డివిజన్, మండల నిర్దేశిత స్థాయిలలోనీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఆశ్రయించి తమ తమ సమస్యలకు తగు పరి ష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

26 లోపు జరిగే ఇంటర్ అడ్మిషన్లకు తల్లికి వందనం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని డాక్టర్ మోకా గణపతి రావు(ఎంజిఆర్) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ఈ నెల 26 లోపు జరిగే అడ్మిషన్లకు తల్లికి వందనం వర్తింపు ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా మె ఆదివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. తమ కళాశాలలో ఇంటర్ ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని అన్నారు. పదోతరగతి పాసైన విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్ సమయంలో యు డైస్ ప్లస్‌లో పేరు నమోదు చేసుకుని తల్లికి వందన సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి- మామిడికుదురు

అప్పనపల్లి దేవస్థానంలో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు అమలాపురానికి చెందిన సిఎస్‌కె.సుబ్రహ్మణ్యం, వారి కుటుంబ సభ్యులు ఆదివారం రూ.10,001, హైదరాబాద్‌కు చెందిన లింగమల్లు రాజశేఖర్,లక్ష్మీకుమారి ,వారి కుటుంబ సభ్యులు రూ.11,116 విరాళంగా అందజేశారని సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. దాతలు ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు.

దాతలకు చిత్రపటం అందిస్తున్న సహాయకులు

రాంప్రసాద్‌కు పలువురి అభినందనలు

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పిఇటిగా పనిచేస్తున్న అడ్డగళ్ల నాగ రాం ప్రసాద్ ఆదివారం శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, పథ్వీ రాజ్, కాకర్ల పూడి రాజేష్, రాయపురెడ్డి నీలకంటేశ్వరరావు, సాగిరాజు సూరిబాబు రాజు, పెంటా రవి, తూర్పు గోదావరి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జంపా హరికృష్ణ, హెచ్ఎం వారణాసి లక్ష్మి దేవి, పీడీలు సునీల్, కళావతి, శివా ఫోన్ ద్వారా రాంప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి గ్రామం, డో.నెం. 6-42, **సత్తి శ్రీనివాసరెడ్డి, S/o. సత్తి సత్యనారాయణరెడ్డి** అను నేను తెలియజేయునది ఏమనగా,

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాకు గాని మరియు నా కుమారుడు **సత్తి సత్య సందీప్‌రెడ్డి** మేమిద్దరం ఎవ్వరికి ఎటువంటి ఆర్ధిక లావాదేవీలు అనగా అప్పులు తీసుకొనుట గాని లేవని ఇందు మూలముగా తెలియజేయుచున్నాము. కావున ఎవరైనా మాపైన గాని, మా ఆస్తులపైన గాని తప్పుడు క్లయిములు సృష్టించినచో అట్టి వారిపై నేను తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సత్తి శ్రీనివాసరెడ్డి
S/o. సత్తి సత్యనారాయణరెడ్డి
డో.నెం. 6-42, సత్తివారి వీధి, అనపర్తి

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామానికి చెందిన పూడి భవాని భర్త త్రిమూర్తులు నాకు చెందిన తుని స.రి.లో చేరి ఉన్న తొండంగి మండలం ఎ కొత్తపల్లి తాలూకు సర్వే **నెం.331/2** లోని **య 1-00** సెంట్లు భూమికి చెందిన **1956/2010** నంబరు గల దస్తావేజులు ఏలేశ్వరం మా బంధువుల ఇంటికి **ది.02-06-2025వ** తేదీన ఎర్రవరం నుండి ఏలేశ్వరం ఆటోలో వస్తుండగా పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పూడి భవాని, భర్త త్రిమూర్తులు,
డోర్ నెం.4-74, సాలిపేట,
రాచపల్లి గ్రామం, ప్రత్తిపాడు మండలం,
కాకినాడ జిల్లా, 533430, సెల్.6304194323

తల్లికి వందనం - తండ్రికి కష్టాలు

ఒకే ఆధార్ పై 20 విద్యుత్ కనెక్షన్లు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, తండ్రిని కష్టాలు పాలు చేసింది. దీనికి సంబంధించి బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్ళగేటు ప్రాంతానికి చెందిన మంగా శ్రీనివాస్ ఆధార్ నెంబర్‌తో 20 విద్యుత్ కనెక్షన్లు లింక్ అయి ఉన్నాయి. వాటిలో రెండు కనెక్షన్లు శ్రీనివాస్‌కి చెందినవి కాగా మిగతా18 కనెక్షన్లు నగర పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారివిగా గుర్తించారు. బాధితుడి కుమార్డు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అతడికి తల్లికి వందనం పడకపోవడంతో భాడితుడు సచివాలయానికి వెళ్లి ఆరా తీశాడు. ఈ క్రమంలో భాడితుడి ఆధార్‌కు 20 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని సిబ్బంది తెలిపారు. దీంతో ఆయా విద్యుత్ కనెక్షన్లు వారి ఇళ్లకు వెళ్లి ఆధార్ మార్చుకోవాలని శ్రీనివాస్ ప్రాథేపడుతున్నాడు. వారిలో 18 మంది ఆచూకీ తెలిసిందని, మరో ఇద్దరు అడ్రస్ తెలియకపోవడంతో ఆయన దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకూ తెలియపరచినట్లు బాధితుడు చెబుతున్నాడు. తన ఆధార్ కార్డు పేరుతో ఉన్న విద్యుత్ కనెక్షన్లను రద్దుచేసి తనకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు. సాధారణంగా విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే ఇంటి డాక్యుమెంట్స్‌తో పాటు పన్ను రసీదు, ఆధార్ కార్డు తప్పనిసరి. ఇవేమీ సరిపోల్చుకుండా ఆధార్ తో 20 విద్యుత్ కనెక్షన్లు ఎలా ఇచ్చారని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. తన ఆధార్ నెంబర్‌తో ఉన్న విద్యుత్ కనెక్షన్ తొలగించకపోతే తన కుమారుడి చదువుకు ఆటంకం ఏర్పడుతుందని బాధితుడు వాపోతున్నాడు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాడు.



Energy - Service Request for Aadhaar DeSeeding

S.No	Transaction ID	Name of Citizen	Service Number	Aadhaar Number	District Name	Mandal Name
1	[illegible]	KASI BALARAJU	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
2	[illegible]	GURRALA SURYAKANTHAM	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
3	[illegible]	CHODAPANEEDI SURYANARAYANA	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
4	[illegible]	PALIVELA VENKATESWARA RAO	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
5	[illegible]	KOPPINIDI SRINIVASARAO	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
6	[illegible]	KAKILETI LAKSHMI	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
7	[illegible]	BOBBILI BHASKARA RATNAMALA	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
8	[illegible]	BASAVA VENKATARAO	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
9	[illegible]	MOKA BALASARASWATHI	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
10	[illegible]	JALLI DHANALAXMI	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
11	[illegible]	BOKKA TULASI LAKSHMI	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
12	[illegible]	GANJA SRIHARI	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
13	[illegible]	YARRAMSETTI VENKATESWARA RAO	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
14	[illegible]	BOKKA VISHNU BRAHMAYYA	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
15	[illegible]	JAGATHA V GANGADHARAM	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
16	[illegible]	BOKKA SATYAM	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
17	[illegible]	JAKKAMSETTY KRISHNA	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM
18	[illegible]	GODASI TIRUMALARAO	[illegible]	XXXX-XXXX-2315	DR.B.R.AMBEDKAR KONASEEMA	MUMMIDIVARAM

ఆధార్‌కు లింక్ అయిన విద్యుత్ కనెక్షన్లు

IN THE COURT OF HONOURABLE VII ADDL. JUNIOR CIVIL JUDGE AT:RAJAMAHENDRAVARAM
O.S NO: 736/2024

Between:
State Bank of India,Innespeta Branch,Rajahmundry Rep. by its Manager ...**Plaintiff**
VS
Garaga Nooka Veera Venkata Satish Kumar ...**Defendant**

SUMMONS

To
Garaga Nooka Veera Venkata Satish Kumar S/O Krishna Rao, Hindu, Aged 48 years, D.NO: 18-12-3, Venkateswara APTS Janmabhoomi Road, RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount Rs 10,94,147/- together with subsequent interest and other reliefs. The above suit stand posted to 30.06.2025 for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said court at 10.30 A.M to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No. 164/2023

Between:
Yedida Satyalaxmi and another ***...Petitioners***
AND
Shaik Zubair & another ***...Respondents***

R-2: HDFCERGO Insurance Co. Ltd., Kakinada, rep. by its Branch Manager, D.No. 3-118, Near Nookalamma Temple, Kakinada.

యిందలి పై నెంబరు గ్రంథమున 2వ ప్రతివాది వార్కి శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఎన్నిసార్లు నోటీసు జారీ చేయించినప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 04-07-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)

N.S.R.N.CHOWDARY
P.MANGADEVI
కాకినాడ Advocates, Kakinada
ది.21-6-2025 Cell: 9848222565

GENERAL NOTICE TO THE PUBLIC
IN THE COURT OF THE 7th ADDL. DISTRICT JUDGE: E.G.PEDDAPURAM
Guardian O.P 35 / 2025

Between
(1). Koppoju China Yesu
(2). Appalabathula Venkata Ramana
(In the matter of minor grandchildren of petitioners, by name Koppoju Yojitha Bala Sri Sesha Mahalakshmi and Koppoju Vinay Sai Venkateswar) **...Petitioners**
And
Nil **...Respondent**

It is informed to the all the public, that My clients (1). Koppoju China Yesu (2). Appalabathula Venkata Ramana, are preferred above named Guardian O.P. seeking permission to sell or mortgage the properties stood in the name of their minor children by name Koppoju Yojitha Bala Sri Sesha Mahalakshmi and Koppoju Vinay Sai Venkateswar i.e. the house and site property situated in Peddapuram town, Old ward No.15, New ward No.13, Jayanthi vari street, T.S.No.4-1-101, old D.No. 16-12-61, New D.No. 16-12-61/A, Assessment No. 1062005984, Northern side tiled house in Southern side portion of house; as a guardian, for the benefit and development of his minor children. If anybody has any objection in this regard, You are hereby summoned to appear in person or through an advocate before above Hon'ble Court at 10-30A.M. on 26-06-2025, to submit your answer in above matter. Failing which the Hon'ble Court will proceed with the above case as per procedure and Law. This Notice was issued, through this News paper to You all, as per the Order of Hon'ble Court.

D.V.S.S.Ramachandrarao,
Advocate, Flat No.A.2,
Balaji Paradise Apartment,
Sivalayam street,
Peddapuram-533437.
Phone.9985691536.

ప్రజాశక్తి విద్యారంగ ప్రత్యేక అనుబంధం
తూర్పుగోదావరి, కాకినాడ
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు 23 జూన్ 2025
Advt.feature

ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం

- ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ విధానాల మార్పు సరికాదు
- విద్యారంగ సంస్కరణలతో ప్రాథమిక విద్య చిన్నాభిన్నం
- టీచర్లకు బోధనేతర పనుల తగ్గిస్తేనే పాఠశాలలు బలోపేతం
- ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదైంది. పథకాలు, హామీలు అమలు చేశామని ప్రభుత్వం, పాలకులు చెబుతున్నారు. గత ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణల పేరుతో జిఒ 117ను తీసుకొచ్చింది. ఈ జిఒతో విద్యారంగమంతా ఒక కుదుపునకు గురైంది. సంస్కరణల ఫలితంగా రాష్ట్రంలో దాదాపు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రయివేటు పాఠశాలలకు వెళ్లిపోయారు. ఈ జిఒతో ప్రాథమిక పాఠశాలలను విచ్ఛిన్నం చేశారు. 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో కలిపారు. అదే సందర్భంలో ఉన్నత పాఠశాలల్లో ఉన్న తెలుగు మీడియంను రద్దు చేసి సింగిల్ మీడియంగా ఇంగ్లీషు మీడియాన్ని తీసుకొచ్చారు. దీంతో సుమారు 16వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మిగుల్లోకి వెళ్లిపోయాయి. సంస్కరణల వల్ల అప్పటికే ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దు కావడంతో పాటూ 16 వేల పోస్టులు కూడా రద్దయిన పరిస్థితి ఉంది. జిఒ 117 వల్ల 3, 4, 5 తరగతులు ఉన్నత పాఠశాల్లోకి వెళ్లి ప్రాథమిక విద్యావ్యవస్థ విచ్ఛిన్నమయ్యే పరిస్థితిలో యుటిఎఫ్, పిడిఎఫ్ అనేక ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో పెద్ద ఎత్తున పోరాటం చేసింది. దీంతో ప్రభుత్వం కొంత వెనుకడుగు వేసింది. అన్ని పాఠశాలలనూ విలీనం చేయకుండా కొన్ని మాత్రమే విలీనం చేసింది.

గందరగోళంగా 9 రకాల పాఠశాలలు

ప్రస్తుతం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే జిఒ 117ను రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ జిఒను రద్దు చేయడం కాకుండా 117కు ప్రత్యామ్నాయం అని చెప్పి మరికొన్ని జిఒలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ జిఒల సారాంశం చూస్తే కచ్చితంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను కొనసాగిస్తున్నట్టు, వేగం పెంచుతున్నట్టు స్పష్టమవుతుంది. గత ప్రభుత్వం జిఒ 117ను తీసుకొచ్చినప్పుడు మూడు రకాల పాఠశాలలు ఉండేవి. మొదటిది ప్రాథమిక పాఠశాలలు, రెండోది యుపి పాఠశాలలు, మూడోది

2లో..



అన్వేషణ నుంచి, నిరంతరాన్వేషణ నుంచి జ్ఞానం పుట్టుకొస్తుంది! దానికి కావలసింది మానవుడి అవిశ్రాంత ఆశావహ శోధన !!! ప్రపంచంలో జీవిస్తూ ప్రపంచంతోనూ పరస్పరంగా జరిపే అలుపెరుగని శోధన!!!

- పాలో ఫెయిరీ,
బ్రెజిలియన్ విద్యావేత్త, తత్వవేత్త.

ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి)

హైస్కూళ్లుగా ఉండేవి. గత ప్రభుత్వం ప్లస్ 2 తీసుకొచ్చి దాన్ని 12వ తరగతి వరకూ పెట్టింది. ఈ సంస్కరణల్లో భాగంగా ఆరు రకాల పాఠశాలలను తీసుకొచ్చింది. అందరినీ గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న వారు కూడా అప్పట్లో ఈ విధానాలను విమర్శించారు. కాని నేడు ఆరు పాఠశాలలో స్థానంలో 9 రకాల పాఠశాలలను తీసుకొచ్చి మరింత గందరగోళం సృష్టించారు. గతంలో ఉన్న పరిస్థితులను చక్కదిద్ది సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలోకి వెళ్లాలి తప్ప విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టబడేలా ప్రస్తుతం తీసుకొచ్చిన సంస్కరణలు ఉన్నాయి. మోడల్ ప్రైమరీ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్, బేసిక్ స్కూల్స్, ప్లస్ హైస్కూల్ అని చెప్పి ఇలా రకరకాల స్కూళ్ల పేరిట గందరగోళం సృష్టిస్తున్నారు.

విద్యాహక్కు చట్టానికి తూట్లు

రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం ఉన్నత పాఠశాలలో సెక్షన్‌కు 40 మంది విద్యార్థులు ఉండాలి. కాని గత ప్రభుత్వం సెక్షన్‌కు 59కి పెంచింది. ఈ ప్రభుత్వం దాన్ని 40 మందిని తీసుకురాకుండా 53 మంది విద్యార్థులు సెక్షన్‌కు ఉండాలని చెబుతోంది. గతంలో 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లోకి కలపడంతో అదనంగా కొంత మంది ఉపాధ్యాయులు ఉద్యోగోన్నతి పొందారు. అదే సమయంలో రెండు సెక్షన్లను కలపడం వల్ల 8, 9, 10 తరగతుల్లోని ఉపాధ్యాయ పోస్టులు తగ్గిపోయాయి. ఆ పోస్టులు తగ్గించి ఈ పోస్టులు ఇచ్చారు. ఇప్పుడు 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకురావడం వల్ల అదనంగా వచ్చిన ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఎప్పుడూ లేని విధంగా ఉన్నత పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లను ప్రాథమిక పాఠశాలల్లో పిఎస్ హెచ్‌ఎంలుగా తీసుకొస్తున్నారు. సుదీర్ఘకాలం పాటు వారు ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లుగా ఉన్నారు. వారిని ప్రాథమిక పాఠశాలలకు తీసుకొస్తున్నారు. సెక్షన్‌కు ఉన్న విద్యార్థుల సంఖ్యను పెంచి ఉపాధ్యాయులు ఎక్కువైపోయారనే నెపంతో సర్‌ప్లస్ కిందకు తీసుకొస్తున్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ఒక పాఠశాలను అదనంగా పెట్టాలి. ఒక టీచర్‌ను అదనంగా ఇవ్వాలి. లేదంటే పిల్లలను అందనంగా పెంచాలి గానీ దానికి భిన్నంగా టీచర్ల సంఖ్యను, పాఠశాలలను కుదిస్తున్నారు.

తెలుగునాట తెలుగు మీడియం తొలగింపు

ఏ మీడియంలో చదవుకోవాలో పిల్లకు హక్కు ఉండాలి. ఆ హక్కును మొత్తం తీసివేసి ఇంగ్లీషు మీడియాన్ని తీసుకొస్తున్నారు. ఎన్నికల సమయంలో తెలుగు మీడియాన్ని కొనసాగిస్తామని కూటమి నేతలు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలుగువారున్న ఈ ప్రభుత్వంలో తెలుగు మీడియాన్ని తీసివేయడం బాధాకరమైన విషయం. ఉపాధ్యాయుల సంఖ్యను విద్యార్థుల సంఖ్యకు విద్యాహక్కు చట్టానికి అనుగుణంగా పెంచాలి. బదిలీలు, ఉద్యోగోన్నతల పేరు చెప్పి చాలా గందరగోళం సృష్టించారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలి. గతంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, యుపి పాఠశాల, ఉన్నత పాఠవ్యాల ప్లస్ టు పాఠశాలలను బలోపేతం చేసేల చర్యలు ఉండాలి తప్ప వాటిని బలహీన పరిచేలా ఉండకూడదు.

అదనపు పనిభారంతో కుంటుపడుతున్న బోధన

పూర్వం ఉపాధ్యాయులకు విద్యార్థులకు పాఠం చెప్పే పని మాత్రమే ఉండేది. నేడు ప్రభుత్వం విద్యారంగం గురించి, విద్యాభివృద్ధి గురించి అనేక పథకాలు పెడుతూ ఉంది. ఆ పథకాలను వ్యతిరేకించట్లేదుగానీ అమలు చేయడానికి ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అయితే ఈ విధమైన ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోకుండా ఆ పనులను కూడా ఉపాధ్యాయులతో చేయిస్తున్నారు. ప్రతి పాఠశాలలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి కంప్యూటర్ టీచర్ లేదా ఆపరేటర్‌ను నియమించాలి. అంతేకాకుండా రెగ్యులర్ ఉపాధ్యాయులు మాదిరిగానే విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానం అందించడానికి డిఎస్‌సి ద్వారానే కంప్యూటర్ సబ్జెక్ట్ టీచర్‌ను కూడా నియమించాలి. ఉపాధ్యాయులకు శిక్షణ పేరుతో అనవరసరపు భారాలు వేసి పాఠశాలలకు దూరం చేస్తున్నారు. ఉపాధ్యాయులకు ఇతర పనులేవీ అప్పగించకుండా పాఠాలు చెప్పడానికి మాత్రమే పరిమితం చేయాలి. అప్పుడే ప్రభుత్వ విద్యారంగం బలోపేతమవుతుంది. ఉపాధ్యాయులకు వివిధ రకాల పనులు అప్పగించి బోధన కుంటుపడేలా చేయరాదు. ఉపాధ్యాయును కేవలం విద్యాబోధనకే పరిమితం చేస్తేనే అత్యంత మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల నడవడిక చిన్నాభిన్నం

విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పిడిఎఫ్ తరుపున ఒక సూచన చేయదలుచుకున్నాను. గతంలో విద్యార్థి పాఠశాలకు వచ్చే సందర్భంలో ఒక క్లీన్ మైండ్ సెట్‌తో అంటే ఒక వైట్ పేపర్ మైండ్ సెట్‌తో పాఠశాలకు వచ్చేవాడు. అటువంటి వైట్ పేపర్ మైండ్ సెట్‌తో వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు దేశానికి ఉపయోగ పడే ఒక మంచి పౌరునిగా మలిచేందుకు అతనికి మంచి నాలెడ్జి, ఒక సబ్జెక్ట్‌ను సామాజిక స్పృహను అందించి చాలా సులభంగా తయారు చేసేవారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం పెరిగింది. సెల్‌ఫోన్లు, ట్యాబులే లోకంగా కొంతమంది వ్యవహరిస్తున్నారు. వాట్సాప్, ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా ప్రభావం విద్యార్థులపై తీవ్రంగా పడుతోంది. ఫలితంగా వారి మనస్సులు కలుషితమై మెదడు మొద్దుబారుతున్న పరిస్థితి ఉంది.

తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై విద్యార్థులకు గౌరవం తగ్గిన పరిస్థితులు ఇటీవల కాలంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయులపై విద్యార్థులు తిరగబడి అవమానించే విధంగా మాట్లాడటం పెరిగింది. అదే సమయంలో విద్యార్థులను ఉపాధ్యాయులు మందలిస్తున్నప్పుడు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై దురుసుగా వెళ్లడం కూడా పెరిగింది. దీంతో ఉపాధ్యాయులు అంత స్వేచ్ఛగా పనిచేయలేని పరిస్థితి ఉంది. దీనంతటికీ విషపూరితమైన సోషల్ మీడియా ప్రభావమే కారణం. తల్లిదండ్రులు కూడా వారి పిల్లల మైండ్ సెట్ ఎలా ఉంది, సోషల్ మీడియాకు దూరంగా ఉన్నారా? అనవరమైన అంశాలపై దృష్టిపెడుతున్నారా లేక దారి మళ్లుతున్నారా అనేది పరిశీలించాలి. అప్పుడే విద్యార్థులు సమాజానికి ఉపయోగ పడే పౌరులుగా ఎదుగుతారు.

డిప్లమోతో పాటూ ఉద్యోగం

వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రయివేటు, కార్పొరేట్ పోటీని తట్టుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది ఆ ప్రభుత్వ కళాశాల. ఇక్కడ చదవితే పట్టాతో పాటూ ఉద్యోగం గ్యారంటీ అంటున్నారు పూర్వ విద్యార్థులు. గతేడాదని జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో నూరుశాతం మంది సాధించిన విజయమే దీనికి నిదర్శనం. నాణ్యమైన బోధనతో విజయపథంలో దూసుకుపోతుంది బొమ్మూరులోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల. కళాశాలలో కోర్సులు, విద్యార్థులకు అందిస్తున్న వసతులు, సాధించిన విజయాలపై ప్రజాశక్తితో పంచుకున్నారు కళాశాల ప్రిన్సిపల్ వి.నాగేశ్వరరావు.

పాలిటెక్నికల్ కళాశాలలో విద్యాపరంగా ఉద్యోగాల కల్పనలో, సామాన్య, మధ్య తరగతి విద్యార్థులకు నమ్మకమైన నేస్తంగా తమ కళాశాల ఉందన్నారు. ఇక్కడ చదివిన ప్రతి విద్యార్థీ పాలిటెక్నికల్ పట్టాతో పాటు క్యాంపస్ సెలక్షన్ ద్వారా మంచి కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగం సాధించుకుంటున్నారని తెలిపారు. అపార అనుభవం కలిగిన, నిపుణులైన అధ్యాపకులతో బోధన అందిస్తున్నామన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడంలో ముందున్నామన్నారు. గతేడాది 127 మందికి 127 మంది క్యాంపస్ సెలక్షన్లలో సెలక్టయ్యి రికార్డు సృష్టించారన్నారు. తమ బోధనకు ఈ విజయమే నిదర్శనమన్నారు. తమ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ వంటి కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కోర్సుకు 60 చొప్పున సీట్లు కేటాయిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల ఆధారంగా ఈ సీట్లను భర్తీ చేస్తామన్నారు. ఎస్‌సిలకు 75, బిసిలకు 10 శాతం, ఎస్‌టిలకు 5 శాతం, ఒసి జనరల్‌కు 10 శాతం సీట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ ర్యాంకు ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. విశాలమైన తరగతి గదుల్లో, అత్యాధునికమైన ల్యాబులతో భోధన అందిస్తున్నామన్నారు. హాస్టల్ వసతి కూడా ఉందన్నారు. నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 350 మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారని తెలిపారు.

ల్యాబ్‌లో విద్యార్థులు

విద్యతోపాటూ ఆట పాటల్లోనూ రాణించేలా తర్ఫీదుని స్తున్నామని తెలిపారు. సువిశాలమైన వాతావరణంలో కళాశాల నిర్మితమై ఉందన్నారు. విశాలమైన మైదానంలో విద్యార్థులు ఆట్లాడుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో తమ కళాశాలకు ఇండివిద్యువల్ చాంపియన్ షిప్ వచ్చిందన్నారు.

హాస్టల్ భవనం

పాలిటెక్నికల్ కాలేజీల్లో ఎక్కడా లేని విధంగా ఇసిఇ బ్రాంచ్‌కు 2024-25 విద్యా సంవత్సరంతో పాటు మూడు సంవత్సరముల ఎన్‌బిఎ అక్రిడేషన్ వచ్చిందని తెలిపారు. ఈ అకాడమిక్ ఇయర్ మిగిలిన బ్రాంచ్‌లకు కూడా ఎన్‌బిఎ అక్రిడేషన్‌కు వెళ్తామన్నారు.

:: కళాశాల ప్రత్యేకతలు ::

1. విశాలమైన ప్రాంగణంలో కళాశాల భవనం
2. నిపుణులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన
3. విద్యతో పాటు ఆటపాటల్లోనూ శిక్షణ
4. సువిశాలమైన ఆటస్థలం
5. అన్ని వసతులతో కూడిన ప్రయోగశాలలు
6. వర్క్‌షాప్‌ల నిర్వహణకు ప్రత్యేక హాలు
7. అన్ని వసతులతో కూడిన డ్రాయింగ్ హాల్స్,
6. వర్చువల్ తరగతి గదులు, లైబ్రరీలు

వివేకవంతమైన విద్య... వివేకానంద సొంతం

ప్రజాశక్తి- తాళ్లరేవు

తక్కువ ఫీజులకే వివేకానంద స్కూల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని స్కూల్ ఛైర్మన్ కందిళ్ల గంగబాబు, ప్రిన్సిపల్, కరస్పాండెంట్ భీమశంకర్ తెలిపారు. ఎస్ఎస్‌సి-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అంకిత భావంతో బోధించిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి రంగనాయకపురం తాళ్లరేవు మండలంలో మరో బ్రాంచ్‌ని

ప్రారంభించామని తెలిపారు. చిన్నారులను తమ విద్యాసంస్థలో మరింత ప్రోత్సాహం అందించాలని ఆయన కోరారు. విద్యారంగంలో సదాశయంతో ఉన్న తాము నిరంతరం నేర్చుకునే ఒక విద్యార్థిగా ఉంటూ మరింత క్రమశిక్షణతో బాధ్యతగా నడుచుకుంటూ ఈ సమాజానికి భావిభారత పౌరులను అందించడానికి కృతనిత్యంతో ఉన్నామన్నారు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తునే బాధ్యతగా భావించిన విద్యా సంస్థ శ్రీ వివేకానంద అని అన్నారు .

వివేకానంద పాఠశాల ప్రత్యేకతలు

- గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ స్థాయి విద్య
- నామమాత్రపు ఫీజులు
- అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులతో బోధన
- మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా బోధన
- విద్యతో పాటూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ
- ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులకు ప్లే వే మెథడ్‌లో విద్యాబోధన.
- ప్రైమరీ తరగతులకు ఎల్‌ఇడి టీవీలో విద్యాబోధన
- తల్లిదండ్రులకు నిత్యం అందుబాటులో క్లాస్ టీచర్, ప్రిన్సిపల్
- హ్యాండ్ రైటింగ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ
- పదవ తరగతిలో ఉత్తమ గ్రేడు పాయింట్ల సాధనే లక్ష్యంగా బోధన
- డ్యాన్స్, డ్రాయింగ్, కరాటేలో నిపుణులతో శిక్షణ

మీ కలలకు నిజమైన భరోసా అఖిల్

ప్రజాశక్తి - కాకినాడ

మీ కలలకు, పిల్లలను భవిష్యత్తుకు నిజమైన భరోసాను అందిస్తుంది కాకినాడ శాంతి నగర్‌లోని అఖిల్ జూనియర్ కాలేజీ, ఐఐటి అండ్ మెడికల్ అకాడెమీ. కాకినాడ శాంతినగర్ 2012-13 విద్యా సంవత్సరంలో ఈ కళాశాలను స్థాపించారు. ఈ కళాశాలను స్థాపించక మునుపు నీట్‌లో కోచింగ్‌కు విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లాల్సి వచ్చేది. అలాంటి పరిస్థితులలో 2013 ఆర్థిక సంవత్సరంలో అఖిల్ కాలేజీని స్థాపించారు. తొలి ఏడాదే ఆలిండియా 67 ఐఐటి ర్యాంక్, నీట్, జెఇఇలో 5, విఐటి 57 ర్యాంక్‌లను సంస్థ సొంతం చేసుకుంది. నాడు 40 మంది విద్యార్థుల్లో 23 మంది ఎంబిబిఎస్ సీట్లు సాధించి చరిత్ర సృష్టించారు. నాటి నుంచి నేటి వరకూ 12 ఏళలలో 282 మంది డాక్టర్స్‌గాను, 172 మంది ఐఐటి, జెఇఇ మెయిన్స్‌లో విజేతలుగా నిలిచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, ఇది అఖిల్ సాధించిన ఘనతని డైరెక్టర్, ప్రిన్సిపల్ ఆంద్ర సూర్యనారాయణ(ఎఎస్ఎన్) తెలిపారు. తమ కళాశాలలో జెఇఇ అడ్వాన్స్డ్, జెఇఇ మెయిన్స్, ఎంసెట్, నీట్ ఐసి, వంటివి ఆఫర్ చేస్తున్నామి తెలిపారు. ఒత్తిడి లేని విద్యా విధానం తమ ప్రత్యేకత అన్నారు. పరిమితమైన విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. అఖిల్ కాలేజ్ అంటే రంగుల గోడలు అద్దాల మేడలు కావన్నారు. విద్యార్థులకు ఇక్కడ చక్కని విద్య దొరుకుతుందన్నారు. చదువును అమ్ముతున్న, కొనుక్కుంటున్న ఈ రోజుల్లో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే సంకల్పంతో ఈ విద్యాసంస్థను స్థాపించామన్నారు. తన తల్లితండ్రుల నేర్పిన చెప్పిన విద్యాబుద్ధులు, మంచి ఉద్దేశంతోనే పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలనేదే తమ సంకల్పమన్నారు. తమ విద్యాసంస్థలో పనిచేస్తున్న ఎంతోమంది ఉపాధ్యాయులు తక్కువ జీతాలు తీసుకుంటూ పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తనకు సహకరిస్తున్నారని తెలిపారు.

2024-25 విద్యాసంవత్సరంలో జూనియర్, సీనియర్ ఇంటర్‌లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 20 మందికి పైగా విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

అఖిల్ విద్యాసంస్థ భవనం

ఎ.సూర్యనారాయణ
డైరెక్టర్, ప్రిన్సిపల్

ఎ.గంగాధరవరప్రసాద్
డైరెక్టర్

డైరెక్టర్ గంగాధర వరప్రసాద్(ఎజిపి) మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సెక్షన్‌కి 40 మంది విద్యార్థులు మాత్రమే ఉంటారన్నారు. ప్రతీ విద్యార్థిపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తామని తెలిపారు. ప్రతి వారం పరీక్షలు నిర్వహిస్తామని, 15 రోజులకు ఒకసారి గ్రాండ్‌టెస్ట్ నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను గుర్తిస్తామన్నారు. ఎందులో వెనుకబడ్డారో విశ్లేషణ చేసుకుని వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఒత్తిడి లేని విద్యా విధానం, పరిమిత విద్యార్థులు అనేదే తమ విజయానికి కారణమన్నారు. తమ కళాశాలలో విద్యనభ్యసించిన ఎంతో మంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. దీనికి గర్వపడుతున్నామని తెలిపారు. తమ విద్యార్థులకు, వారి తల్లిదండ్రలకు యాజమాన్యం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

'శ్రీ విద్యాలయ'లో అసాధారణ ఫలితాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

సాధారణ విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలు సాధించడం శ్రీ విద్యాలయ హై స్కూల్ ప్రత్యేకత అని కరస్పాండెంట్. చోడిశెట్టి శ్రీనివాసరావు(బాబి సార్) అన్నారు. 19 సంవత్సరాల నుంచి సుంకరపాలెంలో ఈ విద్యాసంస్థను ప్రారంభించామని తెలిపారు. వినయం, విధేయతతో పాటూ పరిపూర్ణమైన విద్యను అందించడమే తమ లక్ష్యమన్నారు. ఎల్‌కెజి నుంచి ఎనిమిదో తరగతి వరకు లీడ్ డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. తొమ్మిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఐఐటి ఫౌండేషన్ క్లాసుల నిర్వహణతో ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు.

ప్రత్యేకతలు

- విశాలమైన తరగతి గదులు.
- నర్సరీ, ఎల్‌కెజి, యుకెజిలకు ప్రత్యేక విద్యా బోధన.
- ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ
- చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ
- విశాలమైన ఆటస్థలం
- క్రీడలు, వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీ పరీక్షలకు శిక్షణ
- లైబ్రరీ, ల్యాబ్ సౌకర్యం, కంప్యూటర్‌లో శిక్షణ
- నవోదయ ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
- ప్లే వే విధానంలో బోధన.
- విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్ వంటి వాటిలో శిక్షణ
- తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యాబోధన
- ఆటో, బస్సు సౌకర్యం
- ప్రతి ఏడాదీ విజ్ఞాన, విహారయాత్రల నిర్వహణ

విద్యార్థుల అభివృద్ధే విజ్ఞాన్ లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు

విద్యార్థుల అభివృద్ధే విజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లక్ష్యమని కరస్పాండెంట్ జివివి.శ్రీనివాస్ తెలిపారు. తమ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థీ విద్యాపరంగా, సామాజికంగా, భావోద్వేగపరంగా అభివృద్ధి చెందగల పోషణ, సమ్మిళిత వాతావరణాన్ని అందించడంలో తాము సఫలీకృతులమవు తున్నామన్నారు. నర్సరీ నుంచి 7వ తరగతి వరకూ అనుభవజ్ఞులైన, ఉత్తమ నైపుణ్యం గల ఉపాధ్యాయులతో అత్యుత్తమ బోధనను అందిస్తున్నామన్నారు. ఆధునిక తరగతి గదు, ప్రయోగశాలలు, క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యతో పాటూ కళలు, క్రీడల్లోనూ విద్యార్థులకు తగిన తర్ఫీదును ఇస్తున్నామన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. అన్ని తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. వివరాలకు తమ పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నంలో జరిగిన 8వ అంతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని కరస్పాండెంట్ జివివి.శ్రీనివాస్ తెలిపారు. ఏడో తరగతి విద్యార్థులు వర్షిత్, దుర్గా వెంకట్ తృతీయ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా ట్రైనర్ శేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

క్రమశిక్షణకు మారుపేరు శ్రీసత్యసాయి



.శ్రీ సత్యసాయి హైస్కూల్ అధినేత పట్టా ఆదినారాయణ వర్మ

ప్రజాశక్తి - తాళ్లరేవు

క్రమశిక్షణతో తక్కువ ఫీజులకే కార్పొరేట్ స్థాయి విద్యా బోధన సత్య సాయి హైస్కూల్‌కే సాధ్యమని విద్యాసంస్థల అధినేత, గురుబ్రహ్మ అవార్డు గ్రహీత పట్టా ఆదినారాయణవర్మ తెలిపారు. 22 సంవత్సరాల అనుభవంతో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బోధన చేస్తున్నామన్నారు. విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి చదువుకు ప్రాధాన్యత ఇస్తూ నైపుణ్యం ఉన్న రంగాల్లో డ్రాయింగ్, యోగా, ప్రత్యేక క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూచిపూడి, భరతనాట్యం, వెస్టర్ డాన్స్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్‌పై ప్రత్యేక శిక్షణకు ఉపాధ్యాయులను నియమిం చినట్లు తెలిపారు. విద్యార్థులకు నైతిక విలు వలను అలవరుస్తూ మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూ స్కూల్ క్యాంపస్‌లో ఇంగ్లీషులో మాట్లాడేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు మా పాఠశాలలో చదివిన విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాల్లో డాక్టర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడినట్లు తెలిపారు. విద్యార్థులను గ్రేడ్‌ల వారీగా విభజించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ఏ గ్రేడ్‌కు వచ్చేలా ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.

శ్రీ సత్య సాయి హైస్కూల్ భవనం, క్రీడా ప్రాంగణం.

సత్యసాయి ప్రత్యేకతలు

- ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడే విధంగా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ
- నవోదయ ఇతర పోటీ పరీక్షల్లో ప్రత్యేక శిక్షణ
- ప్లేవే విధానంలో చిన్నారులకు బోధన
- శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలలో కోచింగ్
- ఈ విద్యా సంవత్సరం కంప్యూటర్ శిక్షణతోపాటు, స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్ వంటి వాటిపై శిక్షణ
- విద్యార్థులను గ్రేడ్ వైస్ విభజించి సి.గ్రేడ్ విద్యార్థులను ఎ.గ్రేడ్‌కు తెచ్చేందుకు ప్రత్యేక శిక్షణ
- విశాలమైన ఏకైక క్రీడా ప్రాంగణం కలిగిన విద్యాసంస్థ
- గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం
- తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్య

రాష్ట్రంలోనే అతిపెద్ద యూనివర్సిటీగా నన్నయ

యూనివర్సిటీ ముఖద్వారం

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం సమీపంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో రాష్ట్రంలోనే అతి పెద్ద విశ్వవిద్యాలయంగా వ్యాప్తిచెందింది. దాదాపు రెండు దశాబ్దాలుగా పలు రకాల కోర్సులను అందిస్తూ విద్యార్థులను మనస్సును చూరగొంది. కోర్సులకే పరిమితం కాకుండా పరిశోధనలకు కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయానికి ఎస్.ప్రసన్నశ్రీ ఉప కులపతిగా ఉన్నారు. ఈ విశ్వవిద్యాలయానికే కాకుండా దక్షిణ భారత దేశంలో మొట్టమొదటి మహిళా విసిగా ఆమె పేరొందారు. ఆమె హయాంలో యూనివర్సిటీ మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.

తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల ఉన్నత విద్య అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా 2006 ఏప్రిల్ 22న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. ఈ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్దదిగా నిలుస్తుంది, దాదాపు 392 కళాశాలలు, ఏడు రాజ్యాంగ కళాశాలలను అనుబంధిస్తుంది. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ కామర్స్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లతో పాటూ కాకినాడ, తాడేపల్లి గూడెంలో క్యాంపస్‌లను కలిగి ఉంది. అంతేకాకుండా

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ

అధునాతన సౌకర్యాలతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటు చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ అనేది ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యొక్క కేంద్ర గ్రంథాలయం. 2006లో కనీసం 100 పుస్తకాలతో స్థాపించబడిన ఈ లైబ్రరీ నేడు లక్ష కంటేకంటే ఎక్కువ పుస్తకాలను, విద్యార్థులకు అవసరమైన ఇతర వనరులను కలిగి ఉంది. లైబ్రరీ మూడు అంతస్తులలో విస్తరించి ఉంది. విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా అన్ని వసతులను ఈ లైబ్రరీలో కల్పించారు. అంతేకాకుండా హాస్టల్ విద్యార్థుల కోసం ఒక పఠన గదిని 24/7 తెరిచే ఉంచేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా ఈ లైబ్రరీలో 1,200పైగా జర్నల్స్‌ను పాఠకులకు అందుబాటులో ఉంచారు. అలాగే దూర ప్రాంత విద్యార్థుల కోసం అన్ని వసతులతో కూడా వసతి గృహాలు, స్పోర్ట్స్ బోర్డు, నేషనల్ సర్వీస్‌స్కీమ్(ఎన్ఎస్ఎస్), ప్లేస్‌మెంట్ సెల్, సెంట్రల్ ఫెసిలిటీ వంటి సౌకర్యాలు యూనివర్సిటీ సొంతం.

సెంట్రల్ లైబ్రరీ భవనం

ప్లేస్‌మెంట్ సెల్

యూనివర్సిటీలో విద్యార్థులకు ప్లేస్ మెంట్లను కల్పించేందుకు ప్లేస్‌మెంట్ సెల్‌ను ఏర్పాటుచేశారు. ఇది వివిధ సంస్థలు, యూనివర్సిటీలతో అనుసంధానమై పలు కోర్సులు, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుంది. ఇందలో భాగంగా ఎంఒయులను చేసుకుని ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ మార్గనిర్దేశం చేస్తుంది. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వా కల్చర్(సిఐఎఫ్ఎ) భువనేశ్వర్, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆప్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ (సిఐఎఫ్ఇ), ఒఎన్‌జిసి ఫర్ సపోర్టింగ జియాలజీ(పెట్రోలియం ఎక్స్‌ప్లోరేషన్), సిఎస్ఐఆర్ – ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ హైదరాబాద్, యూనివర్సిటీ ఆఫ్ వర్జిన్ ఐలాండ్స్, ఐటి, ఐటీస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ఎన్ఎఎస్ఎస్‌సిఒఎం, ఇంటర్నేషనల్ అకాడెమీ ఆఫ్ కంప్యూటర్ గ్రాఫిక్స(ఎఐసిజి), అసోసియేషన్ ఆఫ్ లేడీ ఇంటర్‌ప్రిన్యూర్‌స ఆఫ్ ఇండియా(ఎఎల్ఇఎపి), ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ(ఐటియు), ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్(ఐపిఇ) హైదరాబాద్, ఇఎల్ఐసిఒ లిమిటెడ్, హైదరాబాద్, వికాస, యూరోపియన్ అసోసియేషన్ ఆఫ్ ఎండోస్కోపిక్ సర్జరీ(ఇఎఇఎస్), నెదర్లాండ్స్ అండ్ జిఎస్ఎల్ మెడికల్ కళాశాల రాజమహేంద్రవరం, ఎల్మిరా ల్యాబ్స్ ప్రవేట్ లిమిటెడ్ హైదరాబాద్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి) ముంబాయి, లింకన్ యూనివర్సిటీ తదితర సంస్థలతో యూనివర్సిటీ ఎంఒయులను కుదుర్చుకుంది. ఈ మేరకు పలు కోర్సులను అందిస్తుంది. పలుచోట్ల ప్లేస్‌మెంట్లను కల్పిస్తుంది.

సాధించిన సర్టిఫికెట్లు,అవార్డులు

2(ఎఫ్) సర్టిఫికెట్, 12(బి) సర్టిఫికెట్, నాక్, ఎఐఎస్‌హెచ్ఇ, ఎఐసిటిఇ, ఎన్‌సిటిఇ, గ్రీన్ అండ్ ఇన్విరార్న్‌మెంట్ అవార్డు, జెండర్ సెన్సిలైజేషన్ ఆడిట్, ఐఎస్ఒ 14001-2015, ఐఎస్ఒ 500001-2018, ఐఎస్ఒ 9001-2015 వంటి సర్టిఫికెట్లు, అవార్డులను యూనివర్సిటీ సొంతం చేసుకుంది. తాజాగా యోగాంధ్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల్లో ఆదికవి నన్నయ యూనివర్సిటీకి స్థానం దకికంది. ఒకేసారి ఆన్‌లైన్‌లో యోగా సాధన చేసినందుకు యూనివర్సిటీకి ఈ ఘనత దక్కింది.

బాలుర వసతిగృహం

శ్రీ గౌతమి ఇంగ్లీషుమీడియం స్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
కరస్పాండెంట్: ఒరుగంటి సూర్యనారాయణ
సెల్: 9985522139, 8341411314

శ్రీ సరస్వతి విద్యానికేతన్
నర్సరీ నుండి 8వ తరగతి వరకు
సెల్: 94414 63550, 7660931589
బస్సు సౌకర్యం కలదు

విద్యార్థి ఇంగ్లీషు మీడియం స్కూల్
నర్సరీ నుండి 7వ తరగతి వరకు
అడ్మిషన్లు జరుగుచున్నవి
సెల్: 8520882654, 9493078870, 9494141015

NALLAM PRIMARY & HIGH SCHOOL
SUNKARAPALEM (English Medium)
The RIGHT WAY for your child's bright future is "NALLAM"
onelern
UNIVERSITY OF CAMBRIDGE
నల్లం ప్రైమరీ & హైస్కూల్ (EM)
ఫోన్: 0884-2956727, 9440109924
ONELERN, CAMBRIDGE,CBSE, STATE SYLLABUS, IIT, NEET

శ్రీ బాల భారతి విద్యానికేతన్
కోరంగి, తాళ్లరేవు మండలం - 533461
ఎల్.కె.జి నుండి 7వ తరగతి వరకు
ఫోన్: 98480 84651
E-mail: pbvrbalu@gmail.com

ప్రభుత్వ జూనియర్ కళాశాల
ప్రిన్సిపాల్: నీతిపూడి గోవింద్ రంగప్ప చెరువు వద్ద, గొల్లప్రోలు, కాకినాడ
కాకినాడ జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో M.P.C. గ్రూపు నందు మొదటిస్థానం సాధించిన గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల

హిమజ శ్రీవాణి ఇంగ్లీషుమీడియం స్కూల్
సెల్: 9346474828, 9959587889
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
బస్సు సౌకర్యం కలదు

శారదా విద్యాలయం ఇంగ్లీషుమీడియం - యు.పి.స్కూల్
దుర్గాడ, గొల్లప్రోలు మండలం - 533 449
నర్సరీ నుండి 7వ తరగతి వరకు
సెల్: 98481 66201, 73860 73764
బస్సు సౌకర్యం కలదు
Correspondent: AKULA JAGADAMBA RAMAKRISHNA, M.A., TPT

శ్రీ గీతమ్ ఇంగ్లీషుమీడియం స్కూల్
గండేపల్లి, సెల్: 9866836059, 9640413999
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
బస్సు సౌకర్యం కలదు

ఎస్.వి.ఆర్.యమ్ ఇ.ఎమ్ హైస్కూల్
HANUMAN (E.M.) HIGH SCHOOL, VADDIGUDEM ROAD, AMALAPURAM
CH.RAJ KUMAR 580
ADMISSIONS OPEN 2025-26

కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం
6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంటర్ ఒకేషనల్ కోర్సు
ప్రిన్సిపాల్ జి.రాజేశ్వరి

రవీంద్ర విద్యానికేతన్
e-Techno School E.M. High School
Pre KG to X (E.M)
Danavaipeta, Karnataka Bank Street, Rajamahendravaram, Cell: 98481 62398, 63011 35742
SSC 2025 లో
అడ్మిషన్లు జరుగుచున్నవి

శ్రీ కేరళ ఇంగ్లీషు మీడియం హైస్కూల్
తాళ్లరేవు, సెల్: 99893 26508
నర్సరీ నుండి 10వ తరగతి వరకు

శ్రీరవి జూనియర్ కాలేజ్
కాపులపాలెం, తాళ్లరేవు మండలం సెల్: 98495 72222
అడ్మిషన్లు జరుగుచున్నవి
MPC with EAPCET
BIPC with NEET
CEC with CA-CPT

శ్రీ సత్యసాయి హైస్కూల్
L.K.G. to 10th (ఇంగ్లీష్ మీడియం)
సెల్: 9866454116, ఫోన్: 0884-2303116
బస్సు సౌకర్యం కలదు

శ్రీ విద్యాలయ హై స్కూల్
Digital Classes
SSC-2025 లో
సుంకరపాలెం, తాళ్లరేవు మండలం, కాకినాడ జిల్లా - 533464

శ్రీ వివేకానంద (E.M.) హైస్కూల్
చొల్లంగిపేట
100% RESULTS
SSC-2025 పరీక్షా ఫలితాలలో 'శ్రీ వివేకానంద' గ్రాండ్ విక్టరీ...
సెల్: 99482 56554, 905 905 7777

విజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం స్కూల్
సెల్: 9290707999, 7396102999
1వ తరగతి నుండి 7వ తరగతి వరకు
L.DIS No: 2054/B2/2024
Date: 24-06-2024
of the DEO, Kakinada

అత్యుత్తమ ఫలితాలకు చిరునామా... ఆచార్య

పోలిశెట్టి దుర్గాప్రసాద్
డైరెక్టర్, ప్రిన్సిపల్

కళాశాల భవనం

ప్రజాశక్తి - కాకినాడ

అత్యుత్తమ ఫలితాలకు చిరునామా నిలుస్తోంది కాకినాడ వెంకటనగర్‌లోని ఆచార్య జూనియర్ కాలేజ్ అండ్ మెడికల్ అకాడెమీ. 2023-24 విద్యాసంవత్సరంలో తమ సంస్థను స్థాపించామని 'ఆచార్య' డైరెక్టర్, ప్రిన్సిపల్ పోలిశెట్టి దుర్గాప్రసాద్ తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటివరకు జెఇఇ, ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రారంభించిన మొదటి బ్యాచ్‌లోనే సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధించామన్నారు. జెఇఇ, నీట్, ఎంసెట్‌లో టాప్ ర్యాంకులను తమ విద్యార్థులు కైవశం చేసుకున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో సీనియర్ బైపిసి విభాగంలో ఐ.హేమంత్‌రాయుడు 983 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచాడని

అవార్డును అందుకుంటున్న దుర్గాప్రసాద్

తెలిపారు. అలాగే 982, 980, 980 మార్కులను తమ విద్యార్థులు సాధించారన్నారు. ఎంపిసి విభాగంలో 980 మార్కులతో సౌమ్య, 979 మార్కులతో పి.బాలగణేష్ మొదటి రెండు స్థానాల్లో నిలిచారన్నారు. మరో ఇద్దరు విద్యార్థులు 978 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపిసిలో ఎ.నవ్య 466 మార్కులు సాధించిందన్నారు. మరో విద్యార్థి జి.ఉషశ్రీ 464 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉందన్నారు. జూనియర్ బైపిసి విభాగంలో అలాగే బైపిసి విభాగంలో 434, 433, 431 వంటి ఉత్తమ మార్కులను తమ విద్యార్థులు కైవశం చేసుకున్నారని తెలిపారు. జెఇఇ అడ్వాన్స్‌లో ముగ్గురు విద్యార్థులు, నీట్‌లో ముగ్గురు విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి కాకినాడలో ఆచార్య జూనియర్ కళాశాలను ఉన్నత స్థానంలో నిలిపారని తెలిపారు.

అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ పోలిశెట్టి దుర్గాప్రసాద్

కళాశాల ప్రత్యేకతలు

- అన్ని వసతులతో కూడిన విశాలమైన తరగతి గదులు
- తరగతికి 40 మంది మాత్రమే విద్యార్థులు
- బాలబాలికలకు ఎసితో కూడిన హాస్టల్ వసతి
- విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శ్రద్ధ
- చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- వారాంతరపు పరీక్షలు 15 రోజులకు గ్రాండ్ టెస్ట్
- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ
- ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు విద్యార్థి ప్రగతి నివేదిక

ఉత్తమ పౌరులను అందించడమే...

'శ్రీబాలభారతి విద్యానికేతన్' లక్ష్యం

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే శ్రీ బాలభారతి విద్యానికేతన్ ముఖ్య ఉద్దేశ్యమని హెచ్‌ఎం బాల వెంకటరమణ అన్నారు. తల్లిదండ్రులు తమపై నమ్మకం ఉంచి చిన్నారులను తమ పాఠశాలలో చేర్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి మంచి విద్యతోపాటుతో పాటు క్రమశిక్షణ, మానవతా విలువలు నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే శ్రీ బాల భారతి విద్యా నికేతన్ ముఖ్య ఉద్దేశం, లక్ష్యం అని ఆయన మరోమారు స్పష్టం చేశారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు కొత్త పద్ధతులు పాటిస్తూ బోధన సాగిస్తున్నామని తెలిపారు.

ఎప్పటికప్పుడు విద్యారంగంలో వస్తున్న నూతన విషయాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులను సుశిక్షితులుగా తయారు చేయడం తమ బాధ్యత అన్నారు. ఎల్‌కెజి నుంచి మాతృభాష తెలుగులో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని తెలిపారు. ఇదే సమయంలో ఆంగ్లంపైనా పట్టు సాధించేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. హిందీకి సంబంధించి కూడా తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభ ద్వారా అన్ని హిందీ పరీక్షలు పాఠశాలలో నిర్వహిస్తున్నామన్నారు. హిందీ పండిట్స్ ట్రైనింగ్, బిఇడి, డిగ్రీ, పీజీ, ఇతర విద్యా సమాచారానికి సంబంధించిన విషయాల కోసం తమ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

పాఠశాల ప్రత్యేకతలు

- ప్రశాంతమైన వాతావరణం కలిగిన పాఠశాల ప్రాంగణం.
- విశాలమైన ఆటస్థలం, క్రీడలు, ఆర్ట్స్, కల్చరల్ యాక్టివిటీలలో శిక్షణ
- ఎల్‌కెజి, యుకెజి చిన్నారులకు ప్లే వే మెథడ్స్‌లో విద్యాబోధన
- క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాబోధన
- ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ
- మానసిక ఒత్తిడి లేని అత్యుత్తమ శిక్షణ.
- స్పోకెన్ ఇంగ్లీష్, గ్రామర్, జికె, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ప్రత్యేక శిక్షణ
- హిందీ పరీక్షలు, నవోదయ, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ
- విజ్ఞాన పూరితమైన వివిధ రకాల పుస్తకాలతో లైబ్రరీ సౌకర్యం

విద్యారంగంలో 'రవి' తేజం

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని విద్యా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటోంది శ్రీరవి జూనియర్ కళాశాల. 19 ఏళ్లుగా విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ రవి జూనియర్ కళాశాల అని చైర్మన్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో శ్రీ రవి విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారన్నారు. రాష్ట్ర స్థాయిలో 4, 7, 8, 9 ర్యాంకులను సాధించార న్నారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో స్టేట్ 8వ ర్యాంకు సీనియర్ ఇంటర్ ఎంపిసిలో అత్యుత్తమ మార్కులు తోపాటు. స్టేట్ 6, 7 ర్యాంకులు, సీనియర్ ఇంటర్ బైపిసిలో అత్యుత్తమ మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు తెలిపారు. తమ కళాశాలలో అత్యాధుని కమైన కెమిస్ట్రీ, ఫిజిక్స్, బోటనీ, జువాలజీ ల్యాబ్‌లు ఉన్నాయన్నారు. విశాలమైన తరగతి గదుల్లో అన్ని సౌకర్యాల మధ్య విద్యార్థులకు బోధన జరుగుతుందన్నారు.

కళాశాల ప్రత్యేకతలు

- నైపుణ్యం కలిగిన సీనియర్ అధ్యాపకులతో విద్యాబోధన
- వ్యవస్థాపకులు, అధ్యాపకులు, ట్యూటర్స్ పర్యవేక్షణలో స్టడీ అవర్స్
- డెయిలీ, వీక్లీ, మంత్లీ పరీక్షల నిర్వహణ
- మార్కులను తల్లిదండ్రులకు తెలియజేయడం
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- ప్రశాంతమైన వాతావరణంలో తరగతుల నిర్వహణ
- ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ
- క్రీడలు, యోగాలో శిక్షణ

క్రమశిక్షణకు కేరాఫ్ కేరళ

ప్రజాశక్తి - తాళ్లరేవు

క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనకు కేరాఫ్‌గా ఉంది కేరళ హైస్కూల్. తక్కువ ఫీజులకే కార్పొరేట్ స్థాయి విద్య విద్యాబోధన కేరళ హై స్కూల్లోనే సాధ్యమని విద్యాసంస్థల అధినేత విజయానంద్‌కుమార్‌బాబు తెలిపారు. తాళ్లరేవు, పరిసర గ్రామ ప్రజలకు కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అందుబాటులో ఉందన్నారు. పాఠశాల ఈ ఏడాది 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని తెలిపారు. మారుతున్న పాఠ్య ప్రణాళికలకు అనుగుణంగా తమ విద్యా ప్రణాళికలు మార్చుకుంటూ బోధన అందిస్తున్నామన్నారు. దీనికి విద్యార్థుల తల్లిదండ్రుల ఆధారభిమానాలు ఎప్పుడూ ఉండాలన్నారు. 2023-24 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా నిర్మించిన బిల్డింగులో క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, అబాకస్‌పై శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించామన్నారు.

స్కూల్ ప్రత్యేకతలు

- అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవనం, విశాలమైన గదులు
- విద్యార్థులందరికీ మినరల్ వాటర్ సదుపాయం.
- ఆంగ్లంలో మాట్లాడేలా శిక్షణ
- విశాలమైన ఆట స్థలం
- క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ
- లైబ్రరీ ల్యాబ్ సౌకర్యం, కంప్యూటర్‌లో శిక్షణ
- ప్రతి శనివారం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాసుల నిర్వహణ
- దూరప్రాంత విద్యార్థులకు ఆటో, బస్సు సౌకర్యం

మాతృభాషలోనే బోధన, పాలన సాగాలి

భాషకు, జాతుల సమస్యకు మధ్యవున్న సంబంధాలపైనా; కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఉండాల్సిన సంబంధాలపైనా; భాషా సమస్య సక్రమ పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పైనా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) వైఖరి గురించి సుందరయ్య గారు 1965లో ఒక వ్యాసం రాశారు. ఇది 'పీపుల్స్ డెమోక్రసీ' పత్రికలో ప్రచురితమైంది. ఈ అంశాలపై చర్చ ఇప్పటికీ ఉన్నందున అవగాహన కోసం... క్లుప్తీకరించి మరో మారు మీముందుకు తీసుకొస్తున్నాం...



హిందీని బలవంతంగా రుద్దడానికి వ్యతిరేకంగా 1965 జనవరి, ఫిబ్రవరి మాసాల్లో తమిళనాడులో బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం పెల్లుబికింది. కేంద్ర ప్రభుత్వం కనీసం భారత రాజ్యాంగంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకైనా ప్రాంతీయ భాషలను వృద్ధి చేయకుండా– 1965 జనవరి 26 నుంచి కేంద్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలు హిందీలోనే జరుపబడతాయని ప్రకటించింది. ఇది చాలా తొందరపాటు చర్యని, దీనిని అమలు జరపకుండా వాయిదా వేయాలని తమిళనాడు ప్రజలు చేసిన విజ్ఞప్తిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయి. దీంతో, గత్యంతరం లేక రిపబ్లిక్ దినోత్సవాన్ని విచారదినంగా జరిపేందుకు నల్ల జెండాలు ఎగురవేయాలని నిశ్చయించుకున్నారు. దీంతో, వందలాది మంది డిఎంకె నాయకులను, ఇతర ప్రముఖులను జనవరి 26కు ముందే భారత రక్షణ నిబంధనల కింద కేంద్ర ప్రభుత్వం డిటెయిన్ చేసింది. ప్రజలపై లాఠీచార్జీలు, బాష్పవాయు ప్రయోగాలు, కాల్పులు దారుణంగా జరిపించారు. సుమారు 49 మంది ప్రాణాలు బలిగొన్నారు. వేలమందిని నిర్బంధించారు. అయినా ప్రజలు జంకలేదు. పట్టణ విద్యార్థులు, గ్రామీణ రైతాంగ, కార్మికవర్గం మహాప్రవాహంలా కదిలారు. ఈ ఉద్యమం కేరళ, మైసూరు, ఆంధ్ర, బెంగాల్, ఒరిస్సా, అస్సాం, త్రిపుర తదితర రాష్ట్రాలకూ పాకింది.

ఈ సమస్యపై మార్క్సిస్టు పార్టీ ఏ వైఖరి తీసుకోవాలనేది ప్రధాన సమస్యగా మన ముందుకు వచ్చింది. ఇది కేవలం కేంద్రంలో ఏ భాషలో పరిపాలనా వ్యవహారాలు సాగించాలనే పరిమిత సమస్యగా లేదు. రాష్ట్రాల యెడల, రాష్ట్ర భాషల యెడల కేంద్ర ప్రభుత్వం యొక్క మొత్తం పరిపాలనా విధానంతో ముడిపడి ఉంది. భారత రాజ్యాంగం రూపొందించేటప్పుడు మన దేశం రాష్ట్రాల సమాఖ్యగా ఉండాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలు, అధికారాలు నిర్ణయించారు. ఏయే సమస్యలు కేంద్రం నిర్వహించాలో, చట్టాలు చేయాలో ఒక జాబితా పెట్టారు. రాష్ట్రాలకు మరొక జాబితా పెట్టారు. రాష్ట్రాల జాబితాలో వాటిని కూడా అత్యవసర పరిస్థితులు వచ్చినపుడుగాని, పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీచే నిర్ణయించినపుడుగాని కేంద్రం తీసుకోవచ్చు. వ్యవసాయం, భూమి మీద పన్ను, అమ్మకం పన్నులు వేయడం వరకు రాష్ట్రాలకు అధికారం వుంది. మిగతా అన్ని రకాల పన్నులకు కేంద్రానికే అధికారం. ఆదాయ వనరులన్నీ కేంద్రం చేతిలోనే వుంచబడ్డాయి. చివరకు విద్యా, వైద్యం మీద కూడా కేంద్రానికే అధికారం ఉండేటట్లు ఆలిండియా ఉద్యోగ బృందాన్ని తయారు చేశారు. పేరు ఫెడరల్ రాజ్యంగా చెప్పబడుతున్నప్పటికీ వాస్తవంలో రాష్ట్రాలకు నామమాత్రపు అధికారమే వుంది. ఇది మిగతా భాషాజాతుల రాష్ట్రాల అభివృద్ధికి తీవ్ర ఆటంకం.

భాషా రాష్ట్రాలకై పోరాటం

స్వాతంత్ర్యోద్యమ రోజుల్లో కాంగ్రెసు నాయకత్వం జాతుల స్వపరిపాలన ఉంటుందని, మాతృభాషలోనే విద్యాబోధన ఉంటుందని వాగ్దానం చేసింది. స్వాతంత్ర్యానంతరం మొండిచేయి చూపింది. ఫలితంగా భాషా రాష్ట్రాల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలూ చేయవలసి వచ్చింది. ఆంధ్రలో ఈ ఉద్యమం బలోపేతంగా పెరిగి నిరవధిక నిరాహార దీక్ష పూనిన శ్రీపొట్టి శ్రీరాములుగారి మరణంతో ఉచ్ఛస్థాయి నందుకొని ప్రభుత్వాన్ని స్తంభింపచేసిన తర్వాతనే గత్యంతరం లేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరుస్తూ, మొత్తం రాష్ట్రాలు భాషా ప్రయుక్తంగా విభజించటానికి భాషారాష్ట్రాల కమీషన్‌ను నియమించింది. అప్పటికీ భాషా రాష్ట్రాలపై తనకుండే వ్యతిరేకతను అనేక కుత్సితాలతో బయటపెట్టుకుంది. వీటికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు, ఆందోళనలు చేయవలసి వచ్చింది.

బహుజాతులుగల దేశమిది

ఇండియా బహుజాతులు గల దేశం. అన్ని జాతుల ప్రజల (నేషనాలిటీస్) అభివృద్ధితోనే ఇండియా అభివృద్ధి ముడిపడివుందని కాంగ్రెసు నాయకులు చూడటం లేదు. హిందీ భాషను ఒక్కదానినే ప్రధాన రాజభాషగా, అధికార భాషగా చేయాలని నిర్ణయించారు. తద్వారా గుత్తపెట్టుబడిదారీ నాయకత్వం – కేంద్రాధికారం రాష్ట్రాలను మరింత నామమాత్రం చేయటం జరుగుతుంది. ఇందులో భాగంగానే హిందీని బలవంతంగా రుద్దబూనుకున్నారు. కేంద్ర పాలన, పార్లమెంటు, సుప్రీం కోర్టు, హైకోర్టులు, విశ్వవిద్యాలయాలు ... వీటన్నిటిలోనూ హిందీయే ఉండాలనేది వాళ్ళ ప్లాను. 1949లో కేంద్రంలో అధికార భాషగా హిందీ ఉండాలి అనే నిర్ణయాన్ని రాజ్యాంగ నిర్ణయసభలో కాంగ్రెసు పార్టీ ఒక ఓటు మెజార్టీ నిర్ణయించి, హిందీ భాషను దేశంలోని తదితర భాషా రాష్ట్రాల మీద రుద్దటానికి పూనుకున్నారనే విషయం కూడా మనం మరచిపోరాదు.

ఒక జాతి బూర్జువాజీ మిగతా జాతులపై ఆధిపత్యం చెలాయించాలని వాంఛించడం ఆ వర్గ సహజ లక్షణం. హిందీని బలవంతంగా రుద్దాలనేవారిలో ఈ ఉద్దేశమే ఉంది. భారతదేశంలో బొంబాయి, కలకత్తా నగరాల తర్వాత పారిశ్రామికంగా అభివృద్ధి అయిన రాష్ట్రం మదరాసు. బడా బూర్జువా వర్గానికి, స్థానిక బూర్జువా వర్గానికి మధ్యనున్న వైరుధ్యాలు మద్రాసులో మరింత ఎక్కువగా బయట పడుతున్నాయి. మదరాసు రాష్ట్ర బూర్జువాజీలో ఒక భాగం ద్రవిడ మున్నేట్ర కజగంలో ఉంది. తమ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగట్లేదని, ఉత్తరాది వారే అన్నీ కాజేస్తున్నారని ఆందోళన చేస్తూ ఉంటారు. ఈ వెలుగులో పరిశీలించిన పుడు అభివృద్ధి చెందిన తమిళ బూర్జువాజీ కేంద్రాన్ని ఎదుర్కోవటానికి ఈ ఉద్యమాన్ని బలపరుస్తూ ఉంది. డి.ఎం.కె. హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ, అన్ని భాషలు అభివృద్ధి కావాలని కోరితే దానిని దేశ విచ్ఛిన్నతని మితవాద కమ్యూనిస్టులు అంటారు. కాదనీ, అది అభివృద్ధికర ఉద్యమమని మనమంటాము.

ఆంధ్రలోనే ప్రారంభించాల్సింది!

ఈ ఉద్యమం కాంగ్రెసు భాషా విధానానికి వ్యతిరేకంగా ప్రజాతంత్ర కోరికపై వచ్చింది. అసలు ఈ సమస్యను ఆంధ్రలో మనమే తీసుకొని ఉద్యమం నిర్మించి వుండాల్సింది. రాష్ట్రంలో ఉన్న కేంద్రప్రభుత్వ శాఖలో పనిచేసే వారు కూడా హిందీ నేర్చుకోవాలని ఆర్డరు వుంది. 1962లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డరు జారీ చేసింది. దాని ప్రకారం బంట్రోతు కూడా మూడేళ్లలో హిందీని విధిగా నేర్చుకోకుంటే ఇంక్రిమెంట్లు ఆపేస్తారట. దీనివల్ల తమ పోలీసు డిపార్టుమెంటులో చిక్కులేర్పడే పరిస్థితి ఉంటుందని ఇనస్పెక్టరు జనరల్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసుకోగా, ఆ డిపార్టుమెంటును మినహాయించారు. ఈ ఆర్డరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గూర్చి చేశారు. దీనికి వ్యతిరేకంగా మనం కదలలేదు. హిందీని హైస్కూళ్ళలో నిర్బంధంగా ప్రవేశ పెట్టి, హిందీలో ప్యాస్ అయితేనే పై తరగతికి పంపుతామని, ఎస్.ఎస్.ఎల్.సి.లో 15 శాతం మార్కులు వస్తేనే కాలేజీలో చదువు కొనసాగడానికి వీలుంటుందని ప్రభుత్వం అమలు చేస్తున్నప్పుడు – దీనికి వ్యతిరేకంగా కూడా మనము కదలలేదు. ఇప్పుడు మద్రాసులో జరిగినందుకైనా మనం సంతోషించాలి. ఈ ప్రభావంతోనైనా నెల్లూరు, చిత్తూరు, రాయలసీమ జిల్లాలు కదిలాయి. త్రిపుర, బెంగాల్, అస్సాం, కేరళ, మైసూరు, మహారాష్ట్రల్లోకూడా వ్యాపించింది. హిందీని బలవంతంగా రుద్దరాదని, మాతృభాషల్లోనే పరిపాలన, విద్యాబోధన జరగాలని కొన్ని రాష్ట్రశాసన సభలు గూడా తీర్మానించాయి. దాదాపు హిందీయేతర రాష్ట్రాల ప్రభుత్వ నాయకులు కూడా ఇలాంటి ప్రకటనలు చేశారు. ఈ సమస్యపై కేంద్రమంత్రివర్గం సంక్షోభంలో పడింది. ఇద్దరు మంత్రులు రాజీనామా చేశారు. చివరకు ప్రజాభిప్రాయాన్ని పాటిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పుకోవలసి వచ్చింది. కాని, దీని పరిష్కారానికి కేంద్రం పూనుకొనేటట్టులేదు. ఇటీవల కాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానం కూడా హిందీని బలవంతంగా రుద్దే విధంగా పూర్వపు పంథాలోనే వుంది.

త్రిభాషా సూత్రం

త్రిభాషా సూత్రం అంటే ఏమిటి? బాలబాలికలకు విద్యాబోధన మాతృభాషలో జరిపినా, ఇంగ్లీషు, హిందీ భాషలను కూడా స్కూళ్ళలోనూ, కాలేజీలలోనూ నిర్బంధంగా నేర్పాలి. దీనివలన, ఒక పక్క మూడు భాషలు నేర్చుకోవటం పిల్లలకు కష్టంగా వుంటుంది. మరొకపక్క ఆచరణలో మాతృభాష కన్నా, హిందీయే ప్రధాన భాషగా ప్రోత్సహింపబడుతుంది. ఈ అవగాహన వుండబట్టే విశ్వవిద్యాలయాల్లో మాతృభాషలో బోధనా ఏర్పాట్లు చేయలేదు. మాతృభాషను 1970 నుంచి పరిపాలన భాషగా చేస్తామని, విశ్వవిద్యాలయాల్లో మాతృభాషలో 1966 నుంచి బోధించి ఆ ప్యాసైన వారికే ప్రభుత్వ వుద్యోగాలుంటాయని ప్రకటిస్తేగాని విశ్వవిద్యాలయాలు కదలవు.

హిందీ రాకుండా రైల్వే, తంతి తపాలా మున్నగు కేంద్ర ప్రభుత్వ సర్వీసులు ఎలా నిర్వహించగలరని ఒక వాదన. ఈ సర్వీసులలో పనిచేసే ఉద్యోగులు మన రాష్ట్రంలో వుండేవారికి హిందీ అవసరమేముంది? తెలుగు భాషలోనే నిర్వహించవచ్చు. అలాగే అన్ని రాష్ట్రాల్లోనూ చేయవచ్చు. హిందీ అధికార భాషగా లేనిదే దేశ పరిపాలన సాగదని, అది దేశ విచ్ఛిత్తికి జాతి విచ్ఛిత్తికి దారితీస్తుందని కొందరు వాదిస్తారు. కేంద్రంలో 14 భాషలు పాలనా భాషలుగా ఉండలేవని, హిందీ మెజారిటీ ప్రజల (20 కోట్ల ప్రజల) భాషయని, కనుక హిందీయే పాలక అధికార భాషగా వుండాలని వాదిస్తారు. భారతజాతి అనే పదం రాజకీయార్థంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో వాడబడింది. వాస్తవిక అర్థంలో భారతదేశం బహుభాషలు, బహుజాతులు గల దేశం.

భాషా కమిషన్‌కు నివేదిక

1956 భాషా కమిషన్‌కు మన పార్టీ కేంద్ర కమిటీ అనేక చర్చల అనంతరం ఒక నివేదికను అందించాము. పార్లమెంటులో అన్ని భాషలు వుపయోగించాలని, రిపోర్టులు, సమాధానాలు కూడా అన్ని భాషల్లో ఉండాలని, కేంద్రప్రభుత్వ చట్టాలు అన్ని భాషల్లోను వుండాలని, సుప్రీంకోర్టులో కూడా అన్ని భాషల్లో మాట్లాడే హక్కుతో బాటు జడ్జిమెంట్లు కూడా (తర్జుమాలైనా) అన్ని భాషల్లో వుండాలని సూచించాము. రాష్ట్ర పాలనా వ్యవహారాలు, హైకోర్టుతో సహా అన్ని స్థాయిల్లోనూ, విశ్వవిద్యాలయాలతో సహా అన్ని స్థాయిల్లోను ఆ రాష్ట్ర భాషల్లోనే జరగాలని చెప్పాము. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రజల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు ఇతర వ్యవహారాలకు (కరస్పాండెన్సు కోసం) హిందీని లింకు భాషగా ప్రోత్సహించాలని, అంతవరకూ ఇంగ్లీషు కొనసాగాలని కూడా చెప్పాము.

"ప్రజలకు విద్యాసంస్థల్లో తమ తమ మాతృభాషల్లోనే విద్యాబోధన జరిగే హక్కు వుండాలి. ఆయా రాష్ట్రాల్లో ఆయా జాతీయ భాషయే ప్రభుత్వ సంస్థలలోనూ, పబ్లికు సంస్థలలోనూ భాషగా వుండటమేగాక, పరిపాలనా భాషగా వుండాలి. అత్యంత ఉన్నత తరగతుల వరకూ విద్యాలయాల్లో బోధనాభాషగా ఆ ప్రాంతీయ జాతీయభాషే వుండాలి. అవసరమైనచోట్ల ఒక ప్రాంతం యొక్క గాని, ఒక అల్పసంఖ్యాక వర్గం యొక్క గాని భాష కూడా ఆ రాష్ట్ర జాతీయ భాషతోపాటు అదనంగా ఉపయోగించబడాలి. అఖిల భారత భాషగా హిందీ వినియోగాన్ని నిర్బంధం చేయరాదు. అయితే వివిధ రాష్ట్రాల ప్రజల మధ్య ఉపయోగం కోసం హిందీని వాడాలి. ఆ రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా ఇంగ్లీషు స్థానే ప్రాంతీయ భాషలను, కేంద్రంలో ఇంగ్లీషు స్థానే హిందీని ప్రవేశపెట్టాలనే సూత్రానికి కట్టుబడి వుండాలి. రాష్ట్రాల్లో ఇంగ్లీషు నుంచి ప్రాంతీయ భాషలకు మారినప్పుడే కేంద్రంలో ఇంగ్లీషు నుంచి హిందీకి మారడం సాధ్యమవుతుంది. ప్రభుత్వ భాషగా ఇంగ్లీషు స్థానే హిందీని ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొనే చర్యలతోపాటు రాష్ట్రాల్లో కూడా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయపడాలి. అదే సమయంలో కేంద్రంలో ఇంగ్లీషు నుంచి హిందీకి ఎంతకాలంలో మారాలన్న విషయాన్ని హిందీయేతర భాషలు మాట్లాడే ప్రజల సమ్మతిపైన నిర్ణయించాలి. ఈ పరివర్తన దశలో ఇంగ్లీషుకు తోటి పాలనా భాష హోదాను కల్పించాలి. పార్లమెంటులోనూ, కేంద్ర పరిపాలనా వ్యవహారాల్లోను అన్ని జాతీయ భాషల సమానత్వాన్ని గుర్తించాలి."

"పార్లమెంటు సభ్యులు ఏ జాతీయ భాషలో మాట్లాడటానికైనా హక్కు కలిగి ఉంటారు. వెంటనే వారి ప్రసంగాలను ఇతర భాషల్లో అనువదింప చేయాలి. అన్ని చట్టాలు, ప్రభుత్వ ఆర్డర్లు తీర్మానాలు అన్ని జాతీయ భాషల్లోనూ ప్రచురించబడాలి. ఉర్దూ భాషకూ, దాని లిపికి రక్షణ యివ్వాలి."

మద్రాసులో వచ్చిన హిందీ వ్యతిరేక ఉద్యమం ఈ సమస్య పట్ల మన మొత్తం అవగాహనను లోతుగా ఆలోచించడానికి పురిగొల్పింది.

నల్లంలో కార్పొరేట్ తరహా విద్య

ప్రజాశక్తి– తాళ్లరేవు

తక్కువ ఫీజులకే నల్లం విద్యాసంస్థలో కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని స్కూల్ చైర్మన్ నల్లం నాగబాబు తెలిపారు. విద్యాసంస్థల ప్రగతి, లక్ష్యం, సాధించిన విజయాలు తదితర విషయాలను ఆయన ప్రజాశక్తితో పంచుకున్నారు. 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతితో సుంకరపాలెంలో నల్లం ప్రైమరీ, హైస్కూల్‌ను స్థాపించామన్నారు. అప్పటి నుంచి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యారంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా బోధన అందిస్తూ ప్రతీ విద్యార్థిని ఉత్తమ భావిభారత పౌరులుగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య తమ ప్రత్యేకత అన్నారు. తమది కార్పొరేట్ విద్యాసంస్థ కాదని క్యారెక్టర్ బిల్డప్ చేసే విద్యా సంస్థ అని తెలిపారు. విద్యకే పరిమితం కాకుండా పోటీ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. సైన్స్ ఒలింపియాడ్ నిర్వహించిన ఎన్ఎస్ఓ పరీక్షలో ఎనిమిది మంది, ఐఎంఓ పరీక్షల్లో 16 మంది గోల్డ్, డిస్టెన్స్ మెడల్స్ సాధించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విశాలమైన తరగతి గదుల్లో అన్ని వసతుల మధ్య విద్యార్థులకు బోధనను అందిస్తున్నామన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని విద్య బోధన అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి పట్లా వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు.

విద్యా సంస్థ ప్రత్యేకతలు

- అధునాత ల్యాబ్స్‌తో కూడిన. యాక్టివిటీ బేసి లెర్నింగ్
- వన్ లెర్న్ యాప్ డిజిటల్ పాఠ్యాంశాలు
- విశాలమైన తరగతి గదులు, స్వచ్ఛమైన ఆర్ఓ డ్రింకింగ్ వాటర్ పరిశుభ్రమైన వాష్ రూమ్స్
- 9, 10వ తరగతులకు ఐఐటి, నీట్ ఫౌండేషన్ కోర్సులు
- ఒలింపియాడ్, రామానుజం వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ
- ప్రతి నెలా సిసిఎ యాక్టివిటీస్
- దూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం

'తూర్పు' విద్యాలయాల కూర్పు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆంధ్రుల అన్నపూర్ణగా పిలవబడుతున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విద్యారంగానికీ పెట్టింది పేరు. ఇక్కడ ఎన్నో పురాతన విద్యాసంస్థలు నేటికీ నడుస్తున్నాయి. ఎందరో ప్రముఖులు ఈ విద్యాసంస్థల్లోనే చదువుకున్న చరిత్ర ఉంది. పిఠాపురం రాజా, నాయకర్ వంటి దాతలు జిల్లాలో విద్యారంగం అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందించారు. వారు నెలకొల్పిన విద్యాసంస్థలు నేటి తరం విద్యార్థులు కూడా వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి.

కాకినాడలోని సాంకేతిక విశ్వ విద్యాలయం జెఎన్‌టియుకె, జాతీయంగా పేరుగాంచిన రంగరాయ మెడికల్ కళాశాల, రాజమహేంద్రవరంలోనో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నన్నయ యూనివర్శిటీ వంటి విశ్వవిద్యాలయాలతో పాటూ ప్రయివేటు విశ్వవిద్యాలయాలు, మెడికల్ కళాశాలలు, యుజి, పీజీ కళాశాలలు ఇక్కడ కొలువుదీరాయి. కేజీ నుంచి పీజీ వరకూ విద్య ఇక్కడ విద్యార్థులకు అందుబాటులోకి వచ్చింది.

తెలుగు విశ్వవిద్యాలయం ముఖద్వారం

జెఎన్‌టియుకె... సాంకేతిక విద్యారంగానికి కలికితురాయిగా నిలిచింది కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్శిటీ. కాకినాడలోని 100 ఎకరాల సువిశాల క్యాంపస్‌లో ఈ యూనివర్విటీ అభివృద్ధి చెందింది. 1972లో హైదరాబాదులోని జెఎన్‌టియు ఒక సంస్థగా ఉండేది. 20028లో శాసన సభ చట్టం ద్వారా జెఎన్‌టియును విభజన చేయడంతో కాకినాడలో జెఎన్‌టియు యూనివర్శిటీగా రూపాంతరం చెందింది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు దీని పరిధిలో ఉన్నాయి. ఈ ఐదు జిల్లాల పరిధిలో 159 అనుబంధ కళాశాలలను ఈ యూనివర్శిటీ కలిగి ఉంది. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ఇంజినీరింగ్ అండ్ ఫార్మసీ కోర్సులను అందిస్తుంది. అలాగే మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లను కూడా అందిస్తుంది. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఆకలింపు ఆ మేరకు పాఠ్యాశాలను మార్పు చేసుకుంటూ వృత్తిపరమైన, పోటీతత్వ ఇంజినీర్లను సమాజానికి అందిస్తోంది.

రంగరాయ వైద్య కళాశాల... ఆంధ్రప్రదేశ్‌లోని పురాతన ప్రధాన ప్రభుత్వ కళాశాలల్లో ఇది ఒకటి. జాతీయ, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఎంతో మంది డాక్టర్లు ఈ కళాశాలలోనే విద్యనభ్యసించారు. దీన్ని 1958లో ప్రారంభించారు. ఇది విజయవా డలోని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీకి అనుబంధంగా పనిచేస్తుంది. ఎంబిబిఎస్, ఎమ్‌డి, ఎంఎస్, డిఎం(నియోనాటాలజీ), ఎం.సిహెచ ్(న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ) వంటి కోర్సులను అందిస్తుంది. కళాశాల, కాకినాడ జిజిహెచ్ క్యాంపస్‌లో కలిపి 25 విభాగాలను కలిగి ఉంది.

జెఎన్‌టియుకె ముఖద్వారం

నన్నయ విశ్వవిద్యాలయం... ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గోదావరి జిల్లాల ఉన్నత విద్యా అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా 22 ఏప్రిల్ 2006న స్థాపించబడింది. విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్యాంపస్‌లు ఉన్నాయి. కాకినాడ, తాడేపల్లిగూడెంలో విస్తరణ క్యాంపస్‌లను కలిగి ఉంది. 450 కళాశాలలకు అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద యూనివర్శిటీగా ఉంది. యూనివర్శిటీ అంతటా అన్ని యుజి, పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల కోసం ఎంపిక ఆధారిత క్రెడిట్ సిస్టమ్(సిబిసిఎస్)ను ఈ యూనివర్శిటీలో అమలు చేస్తున్నారు.